



నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 25 సంచిక : 54 బుధవారం, నవంబర్ 19, 2025 , పేజీలు - 12 వెల : 2/-

## చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు

దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన



2లో

## వాట్సాప్‌లో మీ సేవ పోర్టల్

నేరుగా పొందేలా అవకాశం

ప్రారంభించిన తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,18 :**రాష్ట్రంలో మీ సేవ సేవలు అందుబాటులోకి వచ్చాక కుల, ఆదాయ వంటి ఇతరత్రా సర్టిఫికెట్స్ పొందడం ఈజీ అయిపోయింది. అ యితే ఈ సేవలను ప్రజలకు మరి ంత చేరువ మిగతా2లో...



## 20న నితీశ్ ప్రమాణస్వీకారం

- సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**అమరావతి, నవంబర్ 18:**బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు.బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. మిగతా2లో...



## ఎన్‌కౌంటర్‌లో హిడ్మా హతం

- ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధంతో ఎపిలోకి మావోలు
- ముందస్తు సమాచారంతోనే కూంబింగ్
- అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి



**పాడేరు, నవంబర్ 18:** ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధం, దాడులు పెరగడంతోనే మావోలు ఎపి వైపు వచ్చారని, అలా ఇక్కడ ఎన్‌కౌంటర్‌కు గురయ్యా రని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపటం వల్ల మిగతా2లో...

## ఎఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి

గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్



**లండన్, నవంబర్ 18:** ఎఐని గుడ్డిగా నమ్మి మోసోవద్దని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ హెచ్చరిక చేశారు. ఏఐ ఇచ్చే సమాధానాలను గుడ్డిగా నమ్మొద్దంటూ యూజర్లకు సూచించారు. అలాగే, ఏఐ కంపెనీలకూ కీలక సూచన చేశారు. ఏఐ పెట్టుబడుల బూమ్ ఏ దశలోనైనా పగిలిపోవచ్చని, అందుకు కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రభావానికి మిగతా2లో...

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

- ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో డిసెంబర్‌లో ర్యాలీ
- మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ భేటీలో నిర్ణయం




**న్యూఢిల్లీ, నవంబర్ 18:** ఎస్ఐఆర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ ప్రథమార్ధంలో ర్యాలీ నిర్వహించాలని కూడా కాంగ్రెస్ నిర్ణయిం చింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో ఎలాంటి మిగతా2లో...



## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన అవగాహన

**హైదరాబాద్, నవంబర్ 18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఓపెన్ వర్సిటీ అభివృద్ధి చెందనున్నది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. మిగతా2లో...

## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం

30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో 10శాతం ఉంటాం

ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్ ఆర్, మూసీ రివర్ ఫ్రంట్‌తో మార్పు

వేగంగా అనుమతులు లభిస్తేనే పురోగతి సాధ్యం

పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో రేవంత్ రెడ్డి




2లో

## అర్బన్ నక్సల్స్ ఉచ్చులో పడొద్దు

బతికున్న వారు వెంటనే లొంగిపోవావాలి

కేంద్రమంత్రి బండి సంజయ్ హితవు



**వేములవాడ,నవంబర్ 18 :** అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మావోయిస్టుల మరణాలకు అర్బన్ నక్సల్స్ కారకులని తెలిపారు. నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులని అభివర్ణించారు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు. వారిని చూసి మోసపోవద్దంటూ ప్రజలకు ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వేములవాడలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని అర్బన్ నక్సల్స్‌పై నిప్పులు చెరిగారు. వారి మాటలు నమ్మి అమాయక,పేద ప్రజలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో 4 నెలల గడువు మాత్రమే ఉదంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన గుర్తు చేశారు. వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి ఏజెన్సీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది.

## ఇది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే

- ఏక పక్షంగా కాల్చి చంపారు. కేంద్రం నరహత్యలకు పాల్పడుతోంది.
- ఈ ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




7లో

చర్చ
తెలుగు దిన పత్రిక



# పేరుమార్చి బనకచర్ల నిర్మాణం

### ఎపి తీరుపై పాటిల్ మందు అభ్యంతరం

### ఢిల్లీలో తెలంగాణ మంత్రి ఉత్తమ్ వెల్లడి




**న్యూఢిల్లీ,నవంబర్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి పాటిల్‌తో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవద్దని కేంద్రమంత్రిని కోరామని తెలిపారు. ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు భూ సేకరణ కోసం కర్ణాటక జీవో జారీ చేసింది. 519 మీటర్లకంటే ఎక్కువ ఎత్తు పెంచవద్దని సుప్రీంకోర్టు స్టే ఉంది. స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచేందుకు చర్యలు చేపట్టింది. కర్ణాటక ప్రభుత్వం తెచ్చిన జీవోను కేంద్రజల్‌శక్తి మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. తెలంగాణలోని పలు ఇరిగేషన్ ప్రాజెక్టులను నిధులివ్వాలని కోరామని అన్నారు. మా ప్రభుత్వంలో కేఆర్ఎంబీ టెలీమెట్రీ స్టేషన్ పనుల్లో పురోగతి వచ్చింది. కేఆర్ఎంబీ టెలీమెట్రీ స్టేషన్ పనులు త్వరగా పూర్తి చేయాని అడిగాం.. మరో 20 టెలీమెట్రీ స్టేషన్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఫేజ్–2లో 9, ఫేజ్–3లో 11 నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

(మొదటి పేజీ తరువాయి)

అవకతవకలు జరిగినా దానిని వెంటనే పార్టీ నేతలు సవాలు చేయాలని కాంగ్రెస్ కోరింది. మంగళవారంనాడిక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పార్టీ నేతలు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఐఆర్ పూర్తి భిన్నమైన స్వభావం కలిగి ఉందని, గతంలో ఈ పక్రియ చేపట్టినప్పుడు తీసుకున్న సమయంతో పోల్చుకుంటే చాలా తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలనే ఆరాటమే కనిపిస్తోందని మెజారిటీ నేతలు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తగినంత మంది బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్టు రాష్ట్రాల నేతలు పార్టీ అధిష్ఠానానికి వివరించారు. దీనిపై కేంద్ర నాయకులు స్పందిస్తూ, ముసాయిదా జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా తొలగించినా, బోగస్ ఓటర్లను చేర్చినా వెంటనే అభ్యంతరాలు లేవనెత్తాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశర చేసింది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలను నమోదు చేయకపోవడం వల్లే ఓటర్ల జాబితా సరిగానే ఉందని, పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించుకున్నట్టు పేర్కొంది. బిహార్ తరహాలో కాకుండా ఈసారి ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు కనిపించినా లీగల్ టీమ్‌ల సాయంతో అభ్యంతరాలు తెలియజేయాలని, ÷నైల్ లిస్ట్ తర్వాత కూడా అప్పీల్స్ చేయాలని పార్టీ కేంద్ర నాయకులు సూచనలు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌పై మానిటర్ చేసే మెకానిజం ఉన్నా చిన్న పార్టీలకు ఆ అవకాశం లేకపోవడాన్ని ప్రశ్నించారు. ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, దాన్ని పార్టీల మీద నెట్టేయకూడదని అన్నారు. బీజేపీ షాడోలో ఈసీ పనిచేయరాదని, ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ పక్రియను ఆయుధంగా చేసుకోరాదని ఖర్గే అన్నారు. ఈ విషయంలో పార్టీ కార్యకర్తలు, బీఎల్‌ఏలు, జిల్లా, సిటీ, బ్లాక్ అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని, నిజమైన ఓటర్లను తొలగించడం, బోగస్ ఓట్లను చేర్చేందుకు చేసే ఎలాంటి ప్రయత్నం జరిగినా వెంటనే బయటపెట్టాలని సూచించారు.

## కేంద్రం నిర్దేశించిన లక్ష్యంలో మేమూ భాగస్వామ్యం




**హైదరాబాద్,నవంబర్ 18 :** హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నట్లు సిఎం రేవంత రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. తెలంగాణ రైజింగ్–2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందన్నారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం వెల్లడించారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సి ఉందన్నారు దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం అని వివరించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. తరవాత అభివృద్ది గురించే మాట్లాడుతామని అన్నారు. అభివృద్ధిలో దూసుకు వెళ్లాలలన్నదే తమ అభిమతమని అన్నారు. మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదని, టోక్యో, సింగపూర్ లాంటి వాటితోనని స్పష్టం చేశారు.

## వాట్సాప్‌లో మీ సేవ పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పదే పదే మీ–సేవ కేంద్రాలకు వెళ్లే శ్రమ తగ్గించడానికి, మీ–సేవకు సంబంధించిన అన్ని సేవలను ఇకపై వాట్సాప్ ద్వారానే అందించనుంది. తెలంగాణలో ఇకపై వాట్సాప్‌లోనే మీ–సేవ సర్టిఫికెట్లు అందనున్నాయి. వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం.. వినియోగదాలు వాట్సాప్ లోనే సర్టిఫికెట్స్ పొందే అవకాశం కల్పించింది. మీ–సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ అన్నీ వాట్సాప్‌లోనే చెక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఆమోదం పొందితే ఆ సర్టిఫికెట్‌ను సైతం వాట్సాప్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. 8096958096 వాట్సాప్ నెంబర్ ద్వారా మీ సేవ సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చు. ఇన్కమ్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్, కమ్యూనిటీ / డేట్ ఆఫ్ బర్త్, పోలీస్ చలాన్, రెన్యువల్ ఆఫ్ రేషన్ షాప్స్, టెంపుల్ సర్వీసెస్, బిల్డింగ్ పర్మిషన్, వెహికిల్ లైఫ్ ట్యాక్స్, లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు ఇక వాట్సాప్ లోనే పొందొచ్చు. త్వరలోనే మరిన్ని వాట్సాప్ సర్వీసులను ప్రారంభించనున్నది ప్రభుత్వం.. వాట్సాప్ లో 580 ప్రభుత్వ సర్వీసెస్ ను అందించడానికి ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోంది.

## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దాని సిఇవో అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎంస్పెషల్‌సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదిరింపులు

- పాటియాల కోర్టు తదితర ప్రాంతాల్లో స్క్వాడ్ తనిఖీలు

**న్యూఢిల్లీ,నవంబర్ 18 :** దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజధానిలోని పలు కోర్టులు, పాఠశాలలే లక్ష్యంగా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాకేత్ కోర్టు, పాటియాలా హౌస్ కోర్టు, తీస్ హజారీ కోర్టు సహా ఇతర జిల్లా కోర్టులకు మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. అంతేకాదు నగరంలోని ద్వారకా, ప్రశాంత్ విహార్ ప్రాంతాల్లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బృందాలుగా విడిపోయి కోర్టులు, పాఠశాలల ప్రాంగణాలకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు ప్రాంగణాలతోపాటూ పాఠశాలలను ఖాళీ చేయించిన అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అంతేకాదు, నగరంలోని అన్ని జిల్లా కోర్టుల్లోని సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా తనిఖీలు చేపట్టారు.

## చిన్న పిల్లల మిస్సింగ్ కేసులు

- దత్తత నిబంధనలు సరళీకరించాలని సుప్రీం సూచన

**న్యూఢిల్లీ,నవంబర్ 18 :** ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు. ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు.

## 20న నితీశ్ ప్రమాణస్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు. ఈ ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టం కట్టాడు. జేడీ (యూ) అధినేత నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎన్‌కౌంటర్‌లో హిడ్మా హతం

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వారు చేరుకున్నారన్నారు. మావోయిస్టుల ఉద్యమాలకు ప్రజాదరణ లేదని పేర్కొన్నారు. జనజీవనస్రవంతిలోకి రావాలంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన పిలుపు నిచ్చారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు.మంగళవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.. వివరించారు. మరో ఐదుగురు మావోయిస్టులు ఘటనా స్థలం నుంచి తప్పించు కున్నారన్నారు. వారి కోసం కూంబింగ్ కొనసాగుతోందని చెప్పారు. మరణించిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా 28 హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని వివరించారు. అతడిపై అనేక రివార్డులు ఉన్నాయని గుర్తు చేశారు. హిడ్మా కదలికలపై గత మూడు వారాలు నుంచే సమాచారం ఉందన్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతోపాటు అతడి అనుచరులు మరణించారని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ధృవీకరించారు. మంగళవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కోసం కూంబింగ్ నిరంతర పక్రియగా కొనసాగుతుందన్నారు. అలాగే మావోయిస్టుల కదిలకపై నిఘా ఉంటుందని తెలిపారు. మావోయిస్టులపై ఇతర రాష్ట్రాల్లో పోలీస్ నిఘా అధికంగా ఉండడంతో ఆగ్రనేతలంతా ఏవోబీలోకి ప్రవేశిస్తున్నారని వివరించారు.విశాఖ రేంజ్‌లో మావోయిస్టులకు ఆశ్రమ పొందేందుకు చోటు లేదన్నారు. భవిష్యత్తు ముందని..గంజాయి వద్దని యువత ఆయన సూచించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా చైతన్యం కల్పించడం కోసం అభ్యుదయ సైకిల్ యాత్ర చేపట్టామని డీఐజీ స్పష్టం చేశారు. అనంతరం నర్సీపట్నం డి.ఎస్.పి కార్యాలయంలో వార్షిక తనిఖీల్లో భాగంగా వివిధ నేర చరిత్రలపై రికార్డులను విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి పరిశీలించారు.

## ఎఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై 5 బిలియన్ పౌండ్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బీబీసీకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ఏఐ మోడళ్లలో తప్పులు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఇతర టూల్స్‌తోనూ సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం అవసరమని సుందర్ పిచాయ్ అభిప్రాయ పడ్డారు. ఏఐపైనే ఆధారపడకుండా, విభిన్న మాధ్యమాలతో కూడిన సమాచార వ్యవస్థ ఉండటం ముఖ్యం అని పేర్కొన్నారు. 'ఆ కారణంగానే ప్రజలు గూగుల్ సెర్చ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం' అని ఆయన చెప్పారు. సృజనాత్మక రచన వంటి విషయాల్లో ఏఐ ఉపయోగకరమే అయినా.. ఏఐ చెప్పిందంతా నమ్మడం సరికాదని పిచాయ్ చెప్పారు. ఈ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతలో కూడా కొన్ని పొరపా ట్లు తప్పవని ఆయన తెలిపారు. ఇటీవల గూగుల్ తన జెమినీ చాట్‌బాట్ ఆధారిత ఏఐ మోడ్‌ను సెర్చ్‌లో ప్రవేశపెట్టింది. వినియోగదారులకు నిపుణులతో మాట్లాడుతున్న అనుభవం ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఏఐ పెట్టుబడుల వృద్ధి రోజురోజుకీ పెరిగిపోతున్న ప్పటికీ, దానిలో అహేతుకత కూడా కనిపిస్తోందన్నారు. చిప్‌ల నుంచి యూట్యూబ్ డేటా వరకు, మోడళ్ల నుంచి ఫ్రాంటియర్ సైన్స్ వరకు అన్ని సాంకేతిక సెగ్మెంట్‌లను స్వయంగా కలిగి ఉండటం వల్లే ఏఐ మార్కెట్‌లో ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకునే స్థాయిలో గూగుల్ ఉందని పిచాయ్ అన్నారు. అలాగే యూకేలో తమ పెట్టుబడులు విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

## నేరడిగొండలో కొనుగోలు కేంద్రాల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ గుర్తుచేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ జిన్నింగ్ మిల్లు వద్ద సోయాబీన్, మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, రైతుల సమస్యలను పరిష్కరిస్తుందని కేటీఆర్ అన్నారు. రైతులు అధైర్య పడకూడదని, రైతులకు అండగా బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ ఎల్లావేళలా అండగా ఉంటారని అన్నదాతలకు ధైర్యం చెప్పారు. కేసీఆర్ హయాంలో రైతులకు ఎటువంటి కష్టం లేకుండా చూసుకున్నామని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతీ ధాన్యం గింజ కొన్నామని గుర్తుచేశారు.

# భారతీయ సంస్కృతి, సనాతన ధర్మమే మన బలం

- వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- ఎవరేమనుకున్నా... హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా
- కుటుంబ వారసత్వ రాజకీయాలతో దేశానికి ముప్పు
- యువకులారా.... రాజకీయాల్లోకి రండి
- రాజకీయ సమీకరణలు మార్చండి
- దేశం ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి దేశాలు కుట్ర చేస్తున్నాయి
- సర్దార్ పటేల్ స్ఫూర్తితో ఐక్యంగా ఉంటూ విచ్ఛిన్న శక్తుల ఆట కట్టిద్దాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్...
- సిరిసిల్లలో సర్దార్ 150వ యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- వేలాది మంది యువతతో కలిసి బతుకమ్మ ఘాట్ నుండి కొత్త చెరువు వరకు పాదయాత్ర
- దేశ ఐక్యతకు పాటుపడదామంటూ యువతితో కలిసి ప్రతిజ్ఞ చేసిన బండి సంజయ్



చర్చ :- కరీంనగర్ :భారతదేశ ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు కుట్ర చేస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ స్ఫూర్తితో నరేంద్రమోదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో అందరం ఐక్యంగా ఉంటూ విచ్ఛిన్న శక్తుల ఆట కట్టించి దేశాన్ని ఐక్యంగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సాంప్రదాయం, సనాతన ధర్మమే భారతదేశానికి బలమని, మన మట్టిలోనే ఆ బలం ఉందని అన్నారు. కుటుంబ రాజకీయ వారసత్వ రాజకీయాలతో దేశానికి ప్రమాదమని పేర్కొన్నారు కేంద్ర మంత్రి యువత రాజకీయాల్లోకి రావాల్సి వచ్చి రాజకీయ సమీకరణలను మార్చాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పాదయాత్రలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈరోజు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో “సర్దార్‌@150 యూనిటీ మార్చ్” పేరిట కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం మేరా భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్, అదనపు కలెక్టర్ నగేశ్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నా ఈ కార్యక్రమంలో బండి సంజయ్ ఏమన్నారంటే...మన కుటుంబంలో విభేదాలుంటే....పక్కనున్న వాళ్లు ఆ విభేదాలను తమకు అనుకూలంగా మార్చుకుని లాభం పొందాలనుకుంటారు. అట్లాగే మన దేశం ఐక్యంగా లేకపోతే... పక్కనున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి ఉగ్రవాద దేశాలు మనలోని విభేదాలను వాడుకుని భారత దేశ ఐక్యతను దెబ్బతీసి విధ్వంసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు. 2047లో భారత్ ను అన్ని విధాలా అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఎందుకంటే సంపదలో, శాంతిభద్రతల్లో, శాస్త్ర విజ్ఞానంలో, కుటుంబ సంబంధాల్లో, సంస్కృతి సాంప్రదాయాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ కంటే అన్ని విషయాల్లో భారత్ అగ్రభాగాన ఉంది. కాబట్టి ఆ దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మన మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాయి. ఆ రెండు దేశాలే కాదు... ప్రపంచ దేశాలతో





పోలిస్తే కూడా మన సంస్కృతి, సాంప్రదాయాలు, శాస్త్ర విజానం చాలా గొప్పది. ఇది గుర్తించే అమెరికా, బ్రిటన్ సహా అగ్రదేశాలన్నీ మన యువతకు అపార అవకాశాలు కల్పిస్తోంది... సరిగ్గా ఇప్పుడు అమెరికావంటి పాశ్చాత్య దేశాల రూపంలో, పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాల రూపంలో మన భారతీయ





సనాతన ధర్మానికి, కుటుంబ వ్యవస్థకు పెను ప్రమాదం ఎదురు కాబోతోంది. ఎందుకంటే ... ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. అగ్రదేశాల అధినేతలే మన ప్రధానికి సాష్టాంగ ప్రణామాలు చేసే పరిస్థితికి వచ్చాయి. మన ఎదుగుదలను ఓర్వలేక కొన్ని పాశ్యాత్య దేశాలు మనపై లేనిపోని ఆంక్షలు విధిస్తున్నాయి. ఇగ పక్కనున్న పాకిస్తాన్ ఉగ్రవాదులు నిరంతరం మన దేశాన్ని సర్వనాశనం చేసేందుకు రకరకాల కుట్రలు చేస్తున్నారు. ఇది అర్దం చేసుకోవాలంటే.... ఈ దేశం కోసం, ఈ దేశ ప్రజల కోసం సర్దార్ పటేల్ చేసిన త్యాగాలను, కనబర్చిన ధైర్య, సాహసాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తెలిసో తెలియక కొందరు అమాయక యువత పాకిస్తాన్ వంటి ఉగ్రవాద మూకల వలలో పడి వాళ్ల జీవితాలను, వాళ్ల కుటుంబాల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇంకొందరు కార్పొరేట్ కల్చర్ పేరుతో డ్రగ్స్, పబ్ కల్చర్ కు అలవాటు తమ భవిష్యత్తును సర్వనాశనం చేసుకుంటున్నారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.... భారత్‌లో డ్రగ్స్, మద్యం, గంజాయి వంటి వ్యసనాల వల్ల దాదాపు 5 కోట్ల 70 లక్షల మంది తీవ్రంగా నష్టపోతున్నారు. ఉగ్రవాదం ఉచ్చులో పడి ఏటా వందల మంది బలైపోతున్నారు. మన వ్యసనాలను, మన ఆశలను ఆసరాగా చేసుకుని తొలుత మనల్ని, ఆ తరువాత మన కుటుంబాన్ని, ఆ తరువాత మన దేశాన్ని విచ్చిన్నం చేసేందుకు విదేశీ శక్తులు పొంచి ఉన్నాయి. ఎందుకంటే గత దశాబ్దంలో ఏ దేశం కూడా సాధించినంత ఆర్థిక ప్రగతి.... మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి నాయకత్వంలో భారతదేశం సాధించింది. ఆర్థిక ప్రగతిలో 4వ స్థానానికి చేరుకున్నాం. స్వావలంబన(స్వయం సమృద్ధి)లో ఊహించనంతంగా ముందుకు పోతున్నాం. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటం మానేసి...స్వదేశీ ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో ముందున్నాం. పాకిస్తాన్ వంటి ఉగ్రవాద దేశాలు......మా ఉత్పత్తులను దిగుమతి చేసుకునే పనిలేకుండా... సొంతంగా ఉత్పత్తులను తయారు చేసుకోవడమే కాకుండా ఇతర దేశాలకు సైతం వాటిని ఎగుమతి చేస్తూ ఆర్థిక ప్రగతిలో దూసుకుపోత ండటాన్ని కొన్ని దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. మనపై రకరకాల ట్యాక్స్ లు విధిస్తూ ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయి. వాటిని పట్టించుకోవాల్సిన అవసరమే లేదు. కొంత మంది నన్ను ప్రతిరోజు మీడియాలో, సోషల్ మీడియాలో హేళన చేస్తుంటారు. ఈ బండి సంజయ్ కు ఏ పనిలేదు. పొద్దున లేస్తే హిందూ ధర్మం గురించి మాట్లాడతడు. హిందు, ముస్లిం మధ్య చిచ్చు పెట్టాలని చూస్తడని అంటరు.నేను అవేమీ పట్టించుకోను. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సనాతన ధర్మమే మన బలం. ఈ దేశ మట్టిలోనే ఆ బలం ఉంది. వాటివల్లే మన దేశం సంఘటితంగా ముందుకు పోతోంది. మతం పేరు చెప్పి అవయ వాలు చూసి పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులను హతమా ర్చితే... అట్లాంటి వాళ్లను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఏరిపారేశాం. దానిని కూడా తప్పుపట్టేలా మాట్లాడటం సరికాదు. ఈ దేశానికి యువతే బలం. యువతతోనే దేశ ఐక్యత సాధ్యం. కాబట్టి యువత తప్పనిసరిగా రాజకీయాల్లోకి రావాలి. లేనిపక్షంలో కుటుంబ వారసత్వ రాజకీయాలే కొనసాగుతాయి. యువత రాజకీయాల్లోకి వచ్చి రాజకీయ సమీకరణలను మార్చుడం ద్వారానే దేశాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతూ ఐక్యంగా ఉంచగలం. భారతీయ యువత, విద్యార్థులు ఐకమత్యంగా ఉంటూ మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకుంటే... 2047 నాటికి “వికసిత్ భారత్” కావాలని కలలు కంటున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయాలు 2035 నాటికే నెరవేరే





అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి... అందుకే మన భారతీయ సనాతన ధర్మాన్ని, మన దేశ ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపైనే ఉంది.దురదృష్టం ఏమిటంటే....ఈనాటి యువత డ్రగ్స్, పబ్, మద్యం, కార్పొరేట్ కల్చర్ వలలో పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఓ స్కూల్ ను టార్గెట్ చేసుకుని మైనర్ అమ్మాయిలను డ్రగ్స్ కు అలవాటు చేసి వారి జీవితాలనే నాశనం చేస్తున్నారు. తెలిసో తెలియక యువత వారి వలలో పడుతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే యువత రాజకీయాల్లోకి రావాలి. డ్రగ్స్ పై మనమంతా యుద్ధం ప్రకటిద్దాం. డ్రగ్స్ ను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు మోదీ ప్రభుత్వం కంకణ బద్దులై ఉంది. మీరు చేయి అందిస్తే.... ఆ ఉద్యమంలో మీరు భాగస్వాములైతే... డ్రగ్స్ రహిత భారత దేశం (డ్రగ్స్ ముక్త్ భారత్) ఎంతో దూరంలో లేదు...నేటి యువతకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఆదర్శం. ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి. పటేల్ స్వార్ధంగా ఆలోచించి ఉంటే 560 సంస్థానాలు భారత్ లో విలీనమయ్యే అవకాశమే ఉండేది కాదు. పటేల్ లేకుంటే తెలంగాణ పాకిస్తాన్ లో భాగమయ్యేది. లేదా శ్రీలంక మాదిరిగా స్వతంత్ర్య దేశమయ్యేది. మీరే చూశారు... శ్రీలంక, పాకిస్తాన్ వంటి దేశాలు ఏ విధంగా బిచ్చమెత్తుకుంటున్నాయో, ఏ విధంగా ఉగ్రవాదానికి, అరాచకాలకు బలైపోతున్నాయో. ఈరోజు మనం ఇంత ప్రశాంతంగా, ఆర్థికంగా, సామాజికంగా అగ్రభాగాన దూసుకెళుతున్నామంటే అది సర్దార్ పటేల్ చొరవే. భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు సర్దార్ వల్లభాయిపటేల్.దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన ధైర్యశాలి. తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి ‘ఆపరేషన్ పోలో’ (పోలీస్ యాక్షన్) పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ (%ఖూా, శ్రూ%) వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. దేశం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, విమర్శలు వచ్చినా వెనకడుగు వేయకుండా కఠిన నిర్ణయం తీసుకునే గుండె ధైర్యం పటేల్ సొంతం. దేశం ఫస్ట్.... ఆ తరువాతే వ్యక్తిగతం అనేది ఆయన తత్వం. నేటి యువతకు పటేల్ స్ఫూర్తిదాయకం. ఆయనలోని ఆలోచనలు, ఆశయాలను, క్రమశిక్షణ, దేశభక్తిని ఈనాటి యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఉంది. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్దాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు “సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్” పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు, కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలో “సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్” పేరిట జరిగే పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉంది. సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా.

## రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని బీజేపీ నాయకులు





చర్చ :- కరీంనగర్ :రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని బీజేపీ నాయకులు కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరారు. మంగళవారం రోజు హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆధ్వర్యంలో కాశాయబృంధం మర్యాద పూర్వకంగా కలసి... శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు....కరీంనగర్ నగరపాలక సంస్థ సమస్యలతో పాటు కుంటుపడ్డ నగర అభివృద్ధి, 15 ఫైనాన్స్ నిధులు, దంపుయార్డు ప్రక్షాలనకు నిధుల విడుదల, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ తదితర అంశాల పై మనోహార్ లాల్ ఖట్టర్ కు వివరించి... వీటి పరిష్కారం కొసం కృషి చేయాలని కోరారు. ఈ సంధర్బంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ నగరపాలక సంస్థలో పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు... వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీస్కోవాలని మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం లో మున్సిపాలిటీ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ లో పాలకవర్గం లేకపోవడంతో 15 ఫైనాన్స్ నిధులు విడుదల కాక నిరంతరంగా జరగాల్సిన నగర అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నగరపాలక సంస్థ అభివృద్ధి కి ఎలాంటి నిధులు రాక అభివృద్ధి కార్యక్రమాలు జరగక నగర ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించినట్లు తెలిపారు. నగరంలో దంపుయార్డు సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు దంపుయార్డు ప్రక్షాలనకు తగిన నిధులను విడుదల చేసి... స్థానిక ప్రజల సమస్యలను తీర్చాలని కోరినట్లు తెలిపారు.

అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలు ఎదుర్కుంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేలా చొరవ తీస్కోవాలని కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి
# నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



నల్గొండ జిల్లా ప్రతినిధి చర్చ : నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలనషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీయస్ గారి సూచనల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో మత్తు రహిత సమాజ నిర్మాణం కొరకు అన్ని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వినియోగంపై వల్ల జరిగే నష్టాలు, పరిణామాలు,వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన చర్యలపై పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులతో మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ మత్తుపదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, యువతలో మత్తు నిరోధక సంకల్పాన్ని పెంపొందించేందుకు ఇది ఒక మహత్తర యజ్ఞం అని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున అనేక అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్ లు, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమాజంలో మత్తు రహిత వాతావరణం నెలకొల్పడంలో ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సురకైన,పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

## నగర అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చెయ్యాలి

**100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి**





రామగుండం :రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలొ అదుకారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష కార్పోరేషన్ పరిదిలోని పలు డివిజన్ల లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసిసమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. టీ.యూ.ఐ.డి.ఎఫ్ క్రింద ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్దిష్ట లక్ష్యం ప్రకారం 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని, వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ సకాలంలో రెన్యువల్ అయ్యేలా చూడాలని అదికారులకు సూచించారు.నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, రోడ్డుపై ఒక ప్లాస్టిక్ కవర్ కూడా ఉండటానికి వీలు లేదని, చెత్త సేకరణ షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ ఈఈరామన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నషా ముక్తభారత్ కార్యక్రమంలో మాదకద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన





చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో మంగళవారం రోజు నషాముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్య ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహి ంచారు ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యా ర్థులతో కలిసి మాదకద్రవ్యాలు వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు పురపాలక సంఘం కమిషనర్ టి మల్లికార్జున్ ఆధ్వర్యంలో పుర పాలక సంఘము కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ యువతే దేశ భవిష్యత్తు సమాజం అభివృద్ధి దేశ ప్రగతిలో యువత కీలక పాత్ర పోషిస్తుంది మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువత పెద్ద సంఖ్యలో మాదకద్రవ్య రహిత భారత ప్రచారంలో భాగస్వామ్యం కావాలి అని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి సీఐ శ్రీనివాస్ ఎస్సై లక్ష్మారెడ్డి సింగిల్ విండో చైర్ పర్సన్ బొలిశెట్టి శివయ్య మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు పున్నసది ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధి కారులు తమ చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని మాదకద్రవ్యాల ప్రమాదాల అవగాహన కల్పిం చేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు మాదకద్రవ్యాల ముప్పు నుండి యువతను దూరంగా ఉంచే ందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు అభిప్రాయపడ్డారు.

## పత్తికి మద్దతు ధర కల్పించాలంటూ బిఆర్ఎస్ ఆందోళన





చర్చ,పెద్దపల్లి ప్రతినిధి:పత్తికి మద్దతు దర కల్పించాలంటూ భారత రాష్ట్ర సమితి పిలుపులో బాగంగా పెద్దపల్లి వ్యవసాయం మార్కెట్ వద్ద మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి , పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో ధర్నా కు దిగారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో అధికార పార్టీ నాయకులు, ట్రేడర్లు, సీసీఐ అధికారులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా షరతులు లేకుండా పత్తిని మద్ద ధర కు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే కాలంలో రాష్ట్రంలోని రైతులందరినీ ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరిక...

ఈ కార్యమంలో బిఆర్ఎస్ నేతలు రఘువీర్ సింగ్,గోపు.అయిలయ్య యాదవ్,ఉప్పు రాజ్ కుమార్,ఐరెడ్డి వెంకట్ రెడ్డి,స్టాలిన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యం రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్




చర్చ,గోదావరిఖని:గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ , జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష తో కలిసి పరిశీలించారు. నూతన భవన నిర్మాణం, వార్డుల ఆధునీకరణ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అదికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. రోగుల కోసం అవసరమైన పరికరాలు, సిబ్బంది, అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంటు, సంబంధిత శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం




చర్చ:- అశ్వారావుపేట :అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయం నందు నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు మత్తు పదా ర్థాలు తీసుకోవడం గానీ దానిని రవాణా చేయడం వల్ల కలుగు నష్టాలను అందరికి వివరించడం జరిగినది. ప్రజలు ఇటువంటి సంఘ విద్రోహ చర్యలను అరికట్టేందుకు ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అక్రమ మత్తు పదార్థాల విక్రయాలపై ఫిర్యాదు చేయాలని 14446 ఈ టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్, మున్సిపాలిటీ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## కిలారుని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దయానంద్



చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి పట్టణం విద్యానగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారు వెంకటేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయపడగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## అట్ల స్వప్న కీలక పరిశోధన

- అభినందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజని

**65వ ఆల్ ఇండియా అడల్ట్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌లో అట్ల స్వప్న పరిశోధన పత్రం పుస్తక రూపంలో ప్రచురణ**



చర్చ :- కరీంనగర్ :ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం రోజు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజనీ దేవి, రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్నను అభినందించారు. జనవరి 9 నుండి 11 తేదీలలో ఇండియన్ అడల్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, గాంధీ గ్రామ్ రూరల్ ఇన్స్టిట్యూట్ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ), దిండిగల్ సంయుక్తంగా నిర్వహించిన 65వ ఆల్ ఇండియా అడల్ట్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌లో ఇన్ స్టిల్లింగ్ వాల్యూస్ త్రూ లైఫ్ లాంగ్ లర్నింగ్:ఏ పాత్ టూ హెలిస్టిక్ డెవలప్మెంట్ అనే అంశంపై అట్ల స్వప్న సమర్పించిన పరిశోధనా పత్రం ప్రచురితమైంది. ఈ సందర్భంగా ఫోస్టరింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఇన్ హైయెర్ ఎడ్యుకేషన్ ఏ.ఈ. టూ ఏ.ఐ. పేరుతో ప్రచురించిన పుస్తకాన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజనీ దేవి చేతుల మీదుగా రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న అందుకున్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భూపతి రజనీదేవి మార్గదర్శకత్వంలో స్వప్న చేసిన పరిశోధనకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గోపు శ్రీనివాసరెడ్డి, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కబిర్ సతీష్ కుమార్ తదితరులు అభినందించారు.

## బంజారా సంఘాల జేఏసీ కోకన్వీనర్లకు నియామక పత్రాలు అందజేత



చర్చ, కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ సమావేశం మంగళవారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల నియమించబడిన జేఏసీ కో%-%కన్వీనర్లకు జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ నియామకపత్రాలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారా సంఘాల జేఏసీని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు బంజారా యువకులు ముందుకు రావాలని కోరారు. యువత జిల్లా కో కన్వీనర్లుగా ధరావత్ కబీర్ దాస్, జాటోత్ భరత్, భూక్యా రాంబాబు, దివ్యాంగుల నుండి భూక్యా రాములు, ధరావత్ కాశీరాంలకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ధరావత్ కాన్సిరాం, మూడ్ జయరాం చౌహాన్, ట్రెజరర్ బానోతు రమేష్ నాయక్, జిల్లా కో కన్వీనర్లు లావుడియా సత్యనారాయణ, మాలోత్ శివ నాయక్, గుగులోత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు చౌహాన్, మాజీ సర్పంచ్ లావుడియా కిషన్ నాయక్, మాలోత్ మంగ్యా, మాలోత్ రవి, బానోత్ అమృ, బానోత్ రవి, భూక్య శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మూలాలు పెకిలించివేయాలి

- నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





చర్చ :- కరీంనగర్ :యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల మూలాలను పెకిలించివేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమ, విద్య తదితర శాఖల అధికారులతో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.వైద్యులు రాసిన చీటీ లేకుండా మత్తు మందులను, ఇంజక్షన్లను మెడికల్ షాపుల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెడికల్ దుకాణాలలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో స్నేహిత కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కొనసాగించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాల్లో పోలీసులను భాగస్వాములను చేయాలని తెలిపారు.కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నిర్మూలనకు నిత్యం గస్తీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్ళు, ఆర్టీసీ కార్గో, ప్రైవేట్ పార్సిల్ సంస్థలతోపాటు ఆన్లైన్ సంస్థలకు సంబంధించి గోదాములను తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. డ్రగ్ డిటక్షన్ కిట్లు, పోలీస్ డాగ్ సేవలను వినియోగిస్తున్నామని అన్నారు. నాఖాబంధి చేపట్టి విస్తృత తనిఖీలు చేస్తున్నామని వెల్లడించారు. మాదక ద్రవ్యాలు వినియోగం, సరఫరా వంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, పోలీస్, ఎక్సైజ్, విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శీతాకాలపు పొగమంచులో సురక్షిత డ్రైవింగ్



చర్చ :- కరీంనగర్ : రాత్రిపూట మరియు తెల్లవారుజామున ఏర్పడే దట్టమైన పొగమంచు వలన దృశ్యమానత తగ్గి, రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. వాహనదారుల మరియు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, శీతాకాలంలో డ్రైవింగ్ చేసేటప్పుడు పాటించాల్సిన ముఖ్యమైన భద్రతా చర్యలను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**తప్పక పాటించాల్సిన భద్రతా చర్యలు**

తక్కువ బీమ్ ఉపయోగించండి: హై బీమ్ లైట్లు పొగమంచు నుండి వెనక్కి ప్రతిబింబించి, దృశ్యమానతను మరింత తగ్గిస్తాయి. కాబట్టి, ఎల్లప్పుడూ తక్కువ బీమ్‌పై డ్రైవ్ చేయండి.

**సురక్షిత దూరం పాటించండి:** అత్యవసర బ్రేకింగ్‌కు వీలు కల్పించడానికి ముందు వాహనం నుండి సాధారణ దూరం కంటే రెండింతలు ఎక్కువ దూరం ఉంచండి.

**నియంత్రిత వేగం:** పొగమంచు అంటే నెమ్మదిగా డ్రైవింగ్ చేయడం. నియంత్రిత వేగాన్ని పాటించండి మరియు ఆకస్మిక అడ్డంకులకు సిద్ధంగా ఉండండి.

**ఫాగ్ ల్యాంప్‌లు :** దృశ్యమానత చాలా తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఫాగ్ ల్యాంప్‌లను ఆన్ చేయండి. వాహనం ఆపివేసినప్పుడు మాత్రమే ప్రమాద లైట్లను ఉపయోగించండి.

**లేన్ మార్గదర్శకం:** మీ లేన్‌లోనే డ్రైవ్ చేయండి. రోడ్డు గుర్తులు మరియు రిఫ్లెక్టర్‌లను మార్గదర్శకంగా ఉపయోగించండి.

**మెరుగైన అవగాహన కోసం:** ట్రాఫిక్ కదలికలను వినడానికి మరియు పరిస్థితుల అవగాహనను మెరుగుపరచడానికి విండోను కొద్దిగా తెరవండి.

**వైపర్లు డీఫాగర్లు:** తేమ పేరుకుపోకుండా ఉండటానికి క్రమం తప్పకుండా విండ్‌షీల్డ్‌ను క్లియర్ చేయడానికి వైపర్లు మరియు డీఫాగర్లను ఉపయోగించండి.

**ప్రయాణ సమయం:** పొగమంచు కారణంగా ఆలస్యం సర్వసాధారణం. తొందరపడకుండా ఉండటానికి మీ ప్రయాణాన్ని కొంచెం ముందుగానే ప్రారంభించండి.

**అత్యవసర పరిస్థితి:** దృశ్యమానత సున్నాకి దగ్గరగా ఉంటే, అది తొలగిపోయే వరకు ఆపి, పార్కింగ్ లైట్లు వేసి రోడ్డు పక్కన సురక్షితంగా పార్క్ చేయండి.

**సీటు బెల్టు:** ప్రయాణీకులందరూ ఎల్లప్పుడూ సీటు బెల్టులు ధరించడం తప్పనిసరి.

**వాహనాలు నడిపే సమయంలో చేయకూడనివి**


★ పొగమంచులో హై బీమ్ ఉపయోగించవద్దు.
★ రోడ్డుపై లేదా బ్లైండ్ వంపుల వద్ద ఆపవద్దు.
★ పొగమంచు ఉన్న పరిస్థితుల్లో ఓవర్‌టేక్ చేయవద్దు.
★ అలసిపోయినప్పుడు లేదా నిద్రపోతున్నప్పుడు డ్రైవ్ చేయవద్దు పొగమంచు అప్రమత్తతను మరింత తగ్గిస్తుంది.
★ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్‌ను ఉపయోగించవద్దు, నావిగేషన్ కోసం కూడా.
★ "మీ కుటుంబం మీ కోసం వేచి ఉంది, నెమ్మదిగా డ్రైవ్ చేయండి, అప్రమత్తంగా ఉండండి మరియు సజీవంగా చేరుకోండి.

# రాజ్యాంగ హక్కుల రక్షణ సాధనకై చలో ఢిల్లీ




చర్చ:- హుస్నాబాద్:- రాజ్యాంగ హక్కుల రక్షణ సాధనకై మంగళవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కరపత్ర ఆవిష్కరణ చేసిన సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు తలారి నరసయ్య హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరే కిషోర్ ఆధ్వర్యంలో ఇట్టి ఆవిష్కరణ చేపట్టడమైనది జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం చలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన దినం నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని పౌరులకు హక్కులు వారి ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని ఈ దేశానికి సుస్థిర మహోత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి
వచ్చి 77 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కులకు భంగం కల్పిస్తూ పాల్పడుతున్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిషోర్ మాట్లాడుతూ మాలల అనుబంధ కులాల విద్యా ఉపాధి అవకాశాలను జీవో నెంబర్ 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జీవో నెంబర్ 99 ని సవరించి రోస్టర్ విధానాన్ని సవరించాలన్నారు జాతీయ మాల మహానాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 25 26వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించుకోవడం జరుగుతుంది కాబట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు మాల అనుబంధ కులాలు దళిత నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్దిపేట వీడియో సెల్ కన్వీనర్ జాల శ్రీనివాస్ బందెల బాలకిషన్ బందెల రాజమౌళి సుంకే సంపత్ గజ్జల చంద్రయ్య సుంకే ముండయ్య దొంత రాజయ్య గూడ స్వామి గజ్జల చంద్రయ్య తలారి దర్గా స్వామి పొంగ మల్లేష్ గద్దల రమేష్ బిట్ల మల్లేష్ ఆర్ జగదీష్ బోలుమల్ల శంకర్ బందెల రాకేష్ మంగరాజు బందెల రమేష్ తలారి శంకర్ దాగటి శ్రీనివాస్ రాచూరి మల్లేష్ పాక శ్రీనివాస్ దొంత రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





చర్చ,గోదావరిఖని: జనవరిలో నిర్వహించే సమ్మక్క- సారలమ్మ జాతరలో పాల్గొనే భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం గోదావరిఖని, అంతర్గాం మండలం లోని గోలివాడ లో సమ్మక్క -సారలమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. రెండు సంవత్సరాలకు ఒక్కసారి సమక్క సారలమ్మల జాతరను నిర్వహిస్తు న్నామని, జనవరి లో నిర్వహించే జాతరలో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుంటారని, ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. గోదావరిఖని వద్ద సింగరేణి ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేసి పనులు ప్రారంభించాలని అదికారులను ఆదేశించారు. డిసెంబర్ చివరి నాటికి జాతర ఏర్పాట్ల పనులు పూర్తయ్యేలా చూడాలని అదికారులకు తెలిపారు.జాతర నిర్వహణ సమయంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. జాతర సమయంలో పారిశుధ్య నిర్వహణ సరిగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలి కోరారు. విద్యుత్ అంతరాయం కలగకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్, నీటిపారుదల,రెవెన్యూ దేవాదాయ, పంచాయతీ రాజ్, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా విజయ వంతంగా జాతర నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్ సుప్రియ, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓ , ఎంపిఓ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రజల గోడు పట్టని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం

- ఎర్రజెండాలు ఏకం కావాలి

సిపిఐ 100 ఎడ్ల బస్సు యాత్రలో సిపిఐ

- జాతీయ నేత చాడ వెంకటరెడ్డి.
- పెట్టుబడి దారులకు దోచి పెడుతున్నా మోడీ ప్రభుత్వం.
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు ధ్వజం.




చర్చ:- హుస్నాబాద్:దేశ సంపద నంత బడా వ్యాపారులకు కట్టబెట్టి భారతదేశ ప్రజలపై పన్నుల భారం మోపి అదాని,అంబానీ కార్పోరేట్ కంపెనీల పెట్టుబడి దారులకు దోచి పెడుతున్నారని బిజెపి ప్రభుత్వ పనితీరుపై చాడ వెంకటరెడ్డి ధ్వజమెత్తారు. సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ లో ప్రారంభమైన సిపిఐ 100 ఎడ్ల సందర్భంగా 3 బస్ జాతల ద్వారాతెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలైన కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల,పెద్దపెల్లి, జగిత్యాల,రాజన్నా సిరిసిల్ల, కరీంనగర్, తిరుగుతు మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బస్ యాత్ర వచ్చిన సందర్భంగా మల్లే చెట్టు చౌరస్తా మీదుగా సాగిన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తాలో పలికారు.అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని బ్రిటిష్ వారి నుండి మన దేశం విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందుకే ఆనాడు సిపిఐ పార్టీని నిషేధం విధించారని అయినప్పటికీ కాన్పూర్, మీరట్, పెషావర్ అనేక కుట్ర కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించిన అధికారం పదవులు ఉన్న లేకున్నా ప్రజల కోసం అలుపేరుగని పోరాటాలు చేస్తున్నాపార్టీ సిపిఐ ఒక్కటేనని బిజెపి ప్రభుత్వం మావోయిస్టు నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తు ఆపరేషన్ ఖగార్ పేరుతో అడవులను జిల్లేడ పడుతు మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికి ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టు నేతలను బుటకపు ఎన్కౌంటర్ చేసి చంపడం బిజెపి ప్రభుత్వానికి తగదని చాడ వెంకటరెడ్డి అన్నారు.సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 2014లో బిజెపి ప్రభుత్వ ప్రతి కుటుంబానికి 15 లక్షాలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చెస్తామని ధరలు తగ్గించి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువులపై అధిక ధరలను పెంచి ప్రభుత్వం రంగం సంస్థలైన ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణా రంగం పరిశ్రమలను సైతం ప్రయివేటు కట్టబెట్టిన బిజెపి ప్రభుత్వ పనితీరుపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాల మూలంగా సంపన్నులు మరింత సుసంపన్నులై పేదలు మరింత పేదలుగా మారుతున్నారని పేదల రాజ్యం కోసం డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 ఎడ్ల సందర్భంగా ఎర్రజెండా పార్టీలు ఏకమై దేశంలో ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, హుస్నాబాద్ సిపిఐ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కనుకుట్ల శంకర్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,కార్యదర్శి పిల్లి రజినీ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్,ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జెరిపోతుల జనార్దన్, సిపిఐ హుస్నాబాద్ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజివరెడ్డి,కొహెడ,అక్కన్నపేట మండలాల కార్యదర్శులు వెల్పుల శ్రీనివాస్,కొమ్ముల భాస్కర్,సిపిఐ హుస్నాబాద్ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,
పిట్టల మెగిలయ్య,పుదరి రఘుపతి,మౌటం బాలయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య,ఎఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ దొంతరవేని రజిత,సిపిఐ అనుబంధ సంఘం తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి.

# మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం






చర్చ, సత్తుపల్లి:ఖమ్మం డిపిఇఓ నాగేంద్ర రెడ్డి ఆదేశానుసారం,సత్తుపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాంతి నికేతన్ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎక్సైజ్ ఎస్.ఐ శేఖర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అధికమైనా మరియు వ్యసనపరులైనా వివిధ మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలకు దారితీస్తుంది. ఇది ఇప్పుడు తీవ్రమైన సామాజిక సమస్యగా మారింది, ఇది వ్యక్తుల ఆరోగ్యం క్షీణించడానికి దారితీస్తుంది. దీనిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, ఆగస్టు 15, 2020న నషా ముక్త్ భారత్ అభియాన్ (యన్.ఎం.బి.ఎ)ను ప్రారంభించింది. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నివారణ, అంచనా, చికిత్స, పునరావాసం, అనంతర సంరక్షణ, ప్రజా సమాచార వ్యాప్తి మరియు సమాజ అవగాహన కార్యక్రమాలను సమన్వయం చేస్తారు. యువత ఎక్కువగా ఏదో సరదాగా, స్నేహితుల ప్రోద్బలంతో స్టార్ట్ అయిన మాదక ద్రవ్యాలు తర్వాత వ్యసనంగా మారుతుందని , ఇది వ్యక్తిని శారీరకంగా ,మానసికంగా మరియు సామాజికంగా క్షీణింపచేస్తుంది, మాదక ద్రవ్యాలు నిరోధించేందుకు చట్టాలు చాలా కఠినం గా ఉన్నాయని ఒకసారి ఎన్ డిపిఎస్ యాక్ట్ లో కేసు నమోదు ఐతే భవిష్యత్తు లో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారు అందుకే విద్యార్థులు , యువత మాదక ద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండాలని తెలిపారు. ప్రిన్సిపాల్ మమన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు, మీరు ఎటువంటి వ్యసనాలకూ లోను కాకుండా చదువు పై దృష్టి పెట్టి , ఉన్నత స్థాయిలో నిలిచి తల్లిదండ్రులకి, కళాశాలకి మంచి పేరు తీసుకురావాలి అని తెలిపారు. తర్వాత మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా సామూహిక ప్లెడ్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది , కళాశాల కరస్పాండెంట్,లెక్చరర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతోపాటు చదువులో రాణించాలి

- ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి...
- మండల విద్యాశాఖ అధికారి ప్రత్తిపాటి నివేదిత...






చర్చ, సత్తుపల్లి:విద్యార్థులక్రీడా రంగములో విజయకేతనము ఎగరవేయాలంటే ఆరోగ్యంగా ఉంటూ చదువును నిర్లక్ష్యం చేయకుండా రాణించాలని ఎఎంసి చైర్మన్ భాగం నీరజా దేవి, మండల విద్యాశాఖ అధికారి ప్రత్తిపాటి నివేదిత అన్నారు. కల్లూరు ప్రభుత్వ హైస్కూల్ నందు ఖమ్మం జిల్లా పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో అండర్ 17 బాలికలకు ఖోఖో పోటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి,క్రీడల కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి నివేదిత మాట్లాడుతూ
క్రీడాకారులు తప్పనిసరిగా శారీర దారుఢ్యం,మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని అప్పుడు ఏ ఆటలలోనైన రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో దేనిలో ఎవరిలో తక్కువ కాకుండా ముందు టున్నారని, ప్రపంచ కప్పును సాధించి మన దేశానికి గర్వకారణం తీసుకురావడంలో మహిళల పాత్ర కీలకంగా ఉందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ పోటీలకు జిల్లాలో 22 మండలాల నుంచి 264 మంది క్రీడాకారులు ఖోఖో పోటీలలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరిచిన వారిలో జిల్లా స్థాయికి 18 మందిని ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలలో ఆడటానికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. అక్కడ నుంచి వీరి నుంచి ఆటలో నైపుణ్యత ప్రదర్శించిన 12 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపీక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని క్రీడాకారులు మంచి నైపుణ్యత ప్రదర్శించి మండల స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగే విధంగా ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయా మండలలా నుంచి వచ్చిన క్రీడాకారులు మంచి ప్రదర్శన నిర్వహించి మీ మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పతాకాన్ని మండల విద్యాశాఖ అధికారి ప్రతిపాటి నివేదిత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈ క్రీడలు ఇంత అద్భుతంగా నిర్వహించడానికి నిరంతరం కృషి చేస్తూ కల్లూరు ను రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చే విధంగా పాటుపడుతున్న గేమ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పసుపులేటి వీర రాఘవయ్య ను అభినందించారు. మొదటి స్థానం మధిర జట్టు, ద్వితీయ స్థానం ఎర్రుపాలెం జట్టు, తృతీయ స్థానం చింతకాని జట్టు కైవసం ఈ మూడు టీం లకు ట్రోఫీలు,మెడల్స్ దూదిపాల యోజిత జ్ఞాపకార్థంగా జట్లకు బహుమతులు అందించటానికి ముఖ్యఅతిథిలుగా ఏం సి చైర్మన్ బాగం నీరజా దేవి, ఎంఈఓ నివేదిత, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు బహుమతులు ప్రధానం చేశారు. ఈరోజు వచ్చిన 400 మంది ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోడ భీమా,పసుపులేటి వీర రాఘవయ్య,ఖోఖో ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్కే రంజాన్,ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు వందమంది,రిఫరిస్ ఐదు గురు, పాఠశాలల క్రీడా కార్యదర్శి యసా రామారావు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బొంతు శ్రీనివాసరావు,పి పవన్ కుమార్, ఖమ్మం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు,ఖోఖో శిక్షకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు... నయవంచన పాలన

- ఆరు గ్యారెంటీలు అన్ గ్యారంటీలయ్యాయి...
- ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా
- 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా
- స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ డ్రామాలు మొదలుపెట్టింది..
- హుజురాబాద్ లో నిర్వహిస్తున్న నేటి బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



చర్చ :- కరీంనగర్ :మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ , ప్రజా పాలన పేరిట సంబరాలు చేపట్టాలనుకోవడం విడ్డూరంగా ఉందని, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ది ముమ్మాటికి నయవంచన పాలనేనని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు . హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బుధవారం రోజున హుజురాబాద్లో తలపెట్టిన బూత్ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. ముఖ్యంగా రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టడానికి, పార్టీ శ్రేణులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి సమావేశంలో తగిన కార్యచరణ రూపొందించ డంజరుగు తుందన్నారు.కాంగ్రెస్ రెండేళ్ల ప్రజా పాలన నయవంచన పాలన గా మారిందన్నారు. వంద రోజుల్లో పూర్తి చేస్తామన్న ఆరు గ్యారెంటీలు ఆన్ గారంటీలయ్యాయన్నారు. రెండేళ్లలో ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేకపోయిందని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటల గారడి తో పథకాలన్నింటినీ అటకెక్కించిందన్నారు . బీసీలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు. బీసీల ఓట్లు దండుకోవడానికి బీసీ డిక్లరేషన్ పేరిట ప్రకటించిన వాగ్దానాలన్నీ పటాపంచలయ్యాయన్నారు. ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా చేసి, చేతులు దులుపు కోవాలనుకున్న, నేడు చేతులు కాలే పరిస్థితి ఏర్పడిందన్నారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిన దాఖలాలు లేవని, నేడు బీసీలకు 42% రిజర్వేషన్ పేరిట చేసిన డ్రామాలన్నీ ఫెయిల్ అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ డ్రామాలు మొదలుపెట్టిందనీ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందడానికి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల కాంగ్రెస్ సర్కార్కు చిత్తశుద్ధి లేదని ఆయన ఘాటుగా విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్ ,తుర్పాటి రాజు, కొలకాని రాజు ,సంపెల్లి సంపత్ రావు, బైరెడ్డి రమణారెడ్డి ,బత్తిని నరేష్ ర్యాకం శ్రీనివాస్, జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు కు పరామర్శ.బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు మాతృమూర్తి రావుల అనసూయ అకాల మరణం చెందడంతో మంగళవారం రోజున ఎలబోతారం గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి ప్రభాకర్ తిప్పబత్తిని రాజు గంట సంపత్ భాస్కర్ యాదవ్ పర్థం రాము తదితరులు ఉన్నారు.

# హెడ్డాఫీస్‌లో బీసీ లైజన్‌సెల్ ఏర్పాటు చేయాలి

- డైరెక్టర్ (పా)కు బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



చర్చ, కొత్తగూడెం:సింగరేణి ప్రధాన కార్యాలయమైన కార్పొరేట్ బిల్డింగ్‌లో, అన్ని ఏరియాలలోని జిఎం కార్యాలయాల్లో బీసీ లైజన్ సెల్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ బిసి అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమిరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డైరెక్టర్ పా గౌతమ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి బీసీ కార్మికుల వివిధ అంశాలపై వినతి పత్రం సమర్పించి చర్చించారు. ముఖ్యంగా అన్ని ఏరియాలలో బిసి కార్మికులు సమావేశాలు ఏర్పాటు చేసుకొనుటకు ఒక క్వార్టర్‌ను కార్యాలయంగా ఉపయోగించుకోవడానికి కేటాయించాలని నాయకులు కోరారు. జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అన్ని ఏరియా జీఎం ఆఫీసులలో ఏర్పాటు చేయాలని, ఆయన జయంతికి రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు నిధులు కేటాయించాలని కోరారు. బీసీ కార్మికులందరికీ దామాషా పద్ధతిలో ఫోకల్ పాయింట్లలో, కీ పొజిషన్‌లో నియమించాలని, ఇన్ సర్వీస్ క్యాడర్ ప్రమోషన్లలో బీసీ కార్మికులకు దామాషా పద్ధతిలో నియమించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీ నిర్వహిస్తున్న కార్మికులకు సంబంధించిన సమస్యలపై చర్చించే సమావేశాలలో బీసీ కమిటీ వారికి కూడా అవకాశం కల్పించాలన్నారు. ఈ విషయాలపై డైరెక్టర్ పా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చీఫ్ లైసెన్ ఆఫీసర్ హరి శంకర్, జనరల్ సెక్రెటరీ ఎం.రమేష్, వైస్ ప్రెసిడెంట్ వెన్నమ వెంకటేశ్వరరావు, కార్పొరేట్ లైసెన్ ఆఫీసర్ వేముల మురళి, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వరరావు, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సారస్వత పరిషత్తు నుండి ఆవుల పోతురాజుకు ఆహ్వానం



చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి,నాన్నే నాహీరో పుస్తక రచయిత ఆవుల పోతురాజుకు హైదరాబాదు తెలంగాణ సారస్వత పరిషత్తు నుండి ఆహ్వానం అందింది. ఈ వివరాలను గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి వెంకటాచార్యులు మంగళవారం పత్రికలకు తెలియచేసారు. ఈనెల(నవంబర్) 23వ తేదీన హైదరాబాదు లోని సారస్వత పరిషత్తులో కోడూరి శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తున్నారు. సారస్వత పరిషత్తు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి,డాక్టర్ జె.చెన్నయ్యల ఆధ్వర్యంలో జరిగే ఈ సాంస్కృతిక ఉత్సవంలో డాక్టర్ వాద్రవు చినవీరభద్రుడు,పద్మభూషణ్ డాక్టర్ కెవీ. వరప్రసాదరెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు కెవీ.రమణాచారి తదితరులు అతిధులుగా పాల్గొంటున్నారు.ఈ బాలలసాంస్కృతికోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది మంది బాలలను అతిధులుగా ఆహ్వానించారు.సత్తుపల్లి నుండి బాల అతిథిగా పాల్గొనాలని ఆవుల పోతురాజు పేరును ఆహ్వాన పత్రంలోప్రచురించారు.తాను రాసిన కథల పుస్తకం నాన్నే నాహీరో పుస్తక నేపథ్యాన్ని వివరిస్తూ సదస్సులో ఆవుల పోతురాజు ప్రసంగిస్తారు.

**నేను సదస్సులో పాల్గొంటున్నాను**

**ఆవుల పోతురాజు**

నన్ను బాలల సాంస్కృతికోత్సవంలో పాల్గొనాలని కోరుతూ సారస్వత పరిషత్తు వారు పంపిన ఆహ్వానం అందింది. ఇది నాకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తు న్నాను. బాల అతిథిగా ఈ సదస్సులో మన సత్తుపల్లి ప్రాంతం నుండి పాల్గొంటాను.

# కవులు సమాజ సంపదతో సమానం

- కవిగా రాణించాలంటే అన్ని రంగాల్లో పట్టుండాలి
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం: కవులు, కళాకారులు ఈ సమాజ సంపదతో సమానమని, అలాంటి వారు ప్రపంచంలోని అన్ని రంగాలపై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే కవులుగా రాణించగలరని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయవారోత్సవాల్లో భాగంగా మంగళవారం కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఏ మాట్లాడుతూ ఓ కవి కలం నుండి జాలువారే ప్రతీ సిరా చుక్క... వేయి మెదళ్లను కదలించగలిగే శక్తిగా ఉండాలని, బడబాగ్నిని రగిలించే అక్షరానికి అంతటి మహత్తర శక్తి ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా కవులుగా ఉండటం ఎంతో అదృష్టమని, వారు రాసే కవితలు, రచనలు రాబోయే రోజుల్లో చక్కటి ప్రాచుర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. తనకు పుస్తక పఠనం అంటే ఎంతో ఇష్టమని, అనేక మంది కవులు, రచయితలు రాసిన పుస్తకాలను చదివినట్లు చెప్పారు. విద్యార్థులు పుస్తక పఠనంపై మక్కువ పెంచుకోవాలని, విషయ పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు పుస్తకాలతో దోస్తీ చేస్తే మేలు జరుగుతుందని చెప్పారు. ఇంత ఘనంగా గ్రంథాలయవారోత్సవాలు నిర్వహించడం అభినందనీయం అని, గ్రంథాలయానికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసి గ్రంథాలయాభి వృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కవులను ఎమ్మెల్యే సన్మానించారు. ముందుగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, గ్రంథాలయ కార్యదర్శి కరుణకుమారి, ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగి అసోసియేట్ అధ్యక్షురాలు కె.అంబిక, గ్రంధపాలకురాలు గుమ్మడి మణిమృధుల, మధుబాబు, వాణి, సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాదరక్షల పంపిణీ




చర్చ, కొత్తగూడెం:చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ల రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని గట్టుమల్ల పంచాయతీ గిరిజన ప్రాంతాల నిరుపేద పిల్లలకు ఉచితంగా పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు, సామాజిక సేవాకర్త రూప్ల నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపును సంపాదించిన వెనిగళ్ల రవికుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. గట్టుమల్ల పంచాయతీలో గుట్టలపై నివసించే చత్తీస్‌ఘడ్ వలస గొత్తికోయ పిల్లలకు 300కు పైగా పాదరక్షలు పంపిణీ చేసినట్లు చెప్పారు. నిరుపేద కుటుంబాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ ఎల్లప్పుడూ మానవత్వాన్ని నిలబెడుతున్న రవికుమార్ ఆయురారోగ్యాలతో దేవుని ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండాలని ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- భరోసా సెంటర్ ఎస్సై చల్లా అరుణ





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా వారి హక్కులను కాపాడుకోవచ్చునని భరోసా సెంటర్ ఎస్సై చల్లా అరుణ తెలిపారు. భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలు, పోక్సో చట్టం, సోషల్ మీడియా/మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు, పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తదితర అంశాలపై ప్రాముఖ్యతను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై అరుణ వివరించారు. భరోసా బృందానికి చెందిన కోఆర్డినేటర్ రేణుక, లీగల్ సపోర్ట్ పర్సన్ శిరీష, సభ్యులు అంబికా, రమాదేవి, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, రిసెప్షనిస్ట్ అనూషలు తమ తమ బాధ్యతలు, వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అనూరాధ, మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారులు, సిబ్బంది, సఖి సిబ్బంది, మహిళా సాధికారికత కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడ లో మంత్రి పొంగులేటి పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



చర్చ, సత్తుపల్లి:రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తల్లాడ మండలంలో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు బాలపేట గ్రామంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొని తల్లాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు . మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ కూడా పాల్గొంటారని తెలిపారు.

## కిలారుని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దయానంద్



చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి పట్టణం విద్యానగర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారు వెంకటేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయపడగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

చర్చ, కొత్తగూడెం లీగల్:హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రంపూర్ తిలక్ నగర్ ప్రాంతంలో లోద్ రమేష్ అనే వ్యక్తి తన తల్లి లోత్ దులారీబాయి, తండ్రి లోద్ శ్యామ్‌లాల్, పిల్లలు గణేష్, గుణవతిలపై ది.10.05.2024న కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చగా, దులారిబాయి చికిత్స పొందుతూ చనిపోయింది. కోరి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు 2 టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ కేసు నమోదు చేయగా, అప్పటి ఇన్‌స్పెక్టర్ రమేష్ కుమార్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 15 మంది సాక్షులను విచారించిన అనంతరం రమేష్‌పై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మీ ప్రాసిక్యూషన్ నిర్వహించగా, నోడల్ ఆఫీసర్ డి.రా ఘవయ్య, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎల్. బిక్కు లాల్‌లు సహకరించారు.

## కరీంనగర్ మండలం ముగ్దుంపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్నేహిత రెండవ దశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది



చర్చ :- కరీంనగర్ :ఇందులో భాగంగా పాఠశాల హెడ్ మాస్టర్ పద్మ గారు పాఠశాల సిబ్బంది చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి గారు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దుర్దన పర్వీన్ గారు,చైల్డ్ ప్రొటెక్షన్ సిబ్బంది స్వప్న గారు , మెడికల్ ఆఫీసర్ మనోహర్ గారు, సాజిద్ అహ్మద్ గారు , రామ్మోహన్ గారు నిర్మల గారు సఖి సిబ్బంది రజిత గారు లు, ఆశ వర్కర్ లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.పిల్లలకి సంబంధించిన చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098,చైల్డ్ హెల్ప్ డెస్క్ నంబర్ 9490881098పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100సఖి ఎమర్జెన్సీ నెంబర్ 181గుడ్ టచ్, బ్యాడ్ టచ్ చైల్డ్ మ్యారేజ్, ఫోన్ అడిక్ట్, డ్రగ్ అడిక్ట్,పోషకాహారం, ఆరోగ్యం తదితర అంశాలపై చర్చించడం జరిగింది.

## మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి

- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
- డిసెంబర్ మొదటి వారంలో సీఎం 'భద్రాద్రి' పర్యటన ఖరారు
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి రావలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంగళవారం సీఎంను మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టవచ్చునని తెలుస్తోంది. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని చెప్పినట్లు సమాచారం. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైనట్లైంది.

### ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ం మంత్రి తుమ్మల ఆదేశం

సీఎం జిల్లాకు రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్యా శాఖ సెక్రటరీ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

### దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో ఏర్పాటు చేశారు. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయ స్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

### మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు. వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు, యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య, పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## ఎట్టకేలకు కదిలిన పురపాలక శాఖ

- రామవరం పార్కులో పిచ్చి మొక్కల తొలగింపు
- జేసీబీతో క్రీడా ప్రాంగణం క్లీనింగ్ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు














చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ఎన్నో విజ్ఞప్తులు.. మరెన్నో వ్యయప్రయాసల అనంతరం ఎట్టకేలకు అధికారుల్లో చలనం కలిగింది. మురిగిపోతున్న నిధుల దుమ్ము దులిపే పనిలో పడ్డారు. పిచ్చి మొక్కలతో నిండిన పార్కు కమ్ క్రీడా మైదానాన్ని శుభ్రపరిచేందుకు పురపాలక సంఘ యంత్రాంగం కదిలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని కార్మిక ప్రాంతమైన రామవరంలో పాత శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా మైదానం, తెలంగాణ పార్కునకు ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు సింగరేణి సంస్థ నుంచి నిధులు మంజూరు కాగా ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించారు. అయితే మధ్యలోనే పనులు నిలిచిపోవడంతో ఆ ప్రాంగణమంతా పిచ్చి మొక్కలతో నిండి విషసర్పాలకు, విష పురుగులకు నిలయంగా మారింది. అంతేకాక మద్యం సేవించే వారికి, ఆకతాయిలకు అడ్డాగా మారింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నామమాత్రంగా స్పందించి అప్పుడు చేస్తాం... ఇప్పుడు చేస్తామంటూ దాటవేసేవారు. ఇటీవల పార్కులో పరిస్థితులపై 'చర్చ' పత్రికలో వరుస కథనాలను ప్రచురించడం, పిల్లలు ఆడుకునే ప్రాంతంలో పాముల సంచారం ఎక్కువ కావటంతో స్థానికులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు సైతం స్థానికులను సమస్యను విన్నవించగా, ఆయన అధికారులకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం కొత్తగూడెం మున్సిపల్ అధికారుల్లో చలనం వచ్చింది. పార్కులో పిచ్చిమొక్కలను తొలగించడంతోపాటు జేసీబీతో శుభ్రం చేయించారు. ఇదిలా ఉండగా, మెయిన్ గేటుకు తాళం వేయడంతోపాటు, సబ్ గేట్ ఏర్పాటు చేయాలని, మందుబాబులు పార్కులోకి రాకుండా పోలీసుల గస్తీ నిర్వహించాలని, వీధిలైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేయాలని, అదేవిధంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాజా భక్ష్ సైతం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ఈ విషయంలో వినతిపత్రం అందించారు. ఏది ఏమైనా కమిషనర్ ఆదేశాలతో పార్కులో శుభ్రత పనులు ప్రారంభించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్





చర్చ :- కరీంనగర్ :ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి అనారోగ్యంతో సోమవారం రాత్రి కరీంనగర్ నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన నివాసంలో మృతి చెందడం జరిగింది.బండ సురేందర్ రెడ్డి అంతిమయాత్ర మంగళవారం నిర్వహించగా ఢిల్లీ నుండి విచ్చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తెలంగాణ పార్టీ నాయకులతో కలిసి
బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహం పై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ బండ సురేందర్ రెడ్డి రెండు దశాబ్ద కాలంగా పార్టీ నిర్మాణానికి సేవలు చేశారని కొనియాడారు బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకై నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ నిర్వహించిన పార్టీ జాతీయ మహాసభలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ అంతిమయాత్రలోఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తో పాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుందర రామరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ వి ప్రసాద్ గొల్లపల్లి రాజు గౌడ్, బుచ్చిరెడ్డి ,అందె బీరన్న, అతికం రాజశేఖర్ గౌడ్, రాహుల్, అఖిమ్ నవీద్, సూర్య కిరణ్, రోహిత్ బద్రీనేత ,ప్రశాంత్, దయానంద్, గణేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి

### నివాళులర్పించిన పలువురు నేతలు

బండ సురేందర్ రెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్ కోరుకంటి చందర్ సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్సీ నాగదాసు లక్ష్మణరావు,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి పలు వామపక్ష పార్టీ నాయకులు న్యాయవాదులు జర్నలిస్టు తదితరులు పెద్ద ఎత్తున బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించారు.

## ప్రజల భాగస్వామ్యంతో శతవసంతోత్సవాలను జయప్రదం చేద్దాం

- ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టాలి
- 21న భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర ప్రచార జాతాలు
- యువతను చైతన్యవంతం చేసేవిధంగా జనసేవాదళ్ క్యాంపులు నిర్వహించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ప్రజల భాగస్వామ్యంతో సిపిఐ శాతవసంతోత్సవాలను, డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో మంగళవారం జరిగిన కొత్తగూడెం టౌన్, సుజాతనగర్, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ముఖ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జాతీయస్థాయి ముగింపు వేడుకలు, బహిరంగ సభకు ఖమ్మం నగరం వేదికవుతోందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వందేళ్లుగా పేద, బడుగు, బహీన వర్గాలకు, రైతులకు, కార్మికవర్గానికి సిపిఐ అందిస్తున్న సేవలు, ప్రజా పోరాటాలను ప్రజలకు వివరించే విధంగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఖమ్మం నగరంలో 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు, 40 దేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు పాల్గొంటున్నారని సాబీర్ పాషా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో ప్రారంభమైన రెండు రాష్ట్ర ప్రచార జాతాలు ఈ నెల 21న జిల్లాలో ప్రవేశిస్తాయని, జిల్లాలోని పలు మండలాల్లో ఈ ప్రచారజాతాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పది కేంద్రాల్లో జనసేవాదళ్
శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని, 3 వేల మంది యువకులను జనసేవాదళంగా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్,
భూక్యా దస్రు, ఎస్ కె ఫహీమ్, మండల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వర్ రావు, దీటి లక్ష్మీపతి, కొమారి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# జల్ సంచయ్ జన్ భాగీదారీ జాతీయ అవార్డును సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

- కేంద్ర జలశక్తి శాఖ మంత్రి పటిల్ చేతుల మీదుగా అవార్డు అంధుకున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:నీటి సంరక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాధించిన విశేష ఫలితాలకు గాను ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్ జన్ భాగీదారీ' జాతీయ అవార్డు దక్కింది. ఈ అవార్డును కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డీఆర్డీవో విద్యా చందనతో కలసి మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయంతో 29,103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయస్థాయి మూడో జోన్‌లో కేటగిరీ 3లో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చిన ప్రజల భాగస్వామ్యం,




గ్రామస్థాయి సంస్థల చురుకుదనం, శాఖల సమన్వయం కారణంగానే ఈ జాతీయ అవార్డు సాధ్యమైందన్నారు. జల్ సంచయ్ జన్ భాగీదారీ కార్యక్రమం కేవలం ప్రభుత్వ ప్రాజెక్ట్ కాకుండా, నీటి విలువపై ప్రజల్లో అవగాహన పెంచిన సామూహిక జల సంరక్షణ ఉద్యమంగా మారింది అని అన్నారు. జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ పనులు భూగర్భ జలాల పెంపు, చెరువులు వాగుల పునరుద్ధరణ, వ్యవసాయ నీటి భద్రతను గణనీయంగా మెరుగుపరిచాయి అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంకుడు గుంతల త్రవ్వకాన్ని భారీ ఎత్తున చేపట్టడం ద్వారా వర్షపు నీరు వృథాగా కాకుండా భూగర్భ జలాలుగా మారేందుకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రోడ్ల పక్కన నీరు నిల్వ అయ్యే ప్రదేశాలు, గ్రామ స్థాయి సంస్థల వద్ద ఇంకుడు గుంతలను విస్తృతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు వర్షపు నీటిని నేలలోకి వెళ్లి, గ్రామాల్లో నీటి లభ్యతను పెంచడంలో, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి అని అభిప్రాయపడ్డారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేయడం, గ్రామస్థాయి ప్రజల అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణం. భవిష్యత్తులో కూడా చెరువుల పునరుద్ధరణ, వాగుల అభివృద్ధి, వర్షపు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలను మరింత వేగవంతం చేస్తామని కలెక్టర్ అన్నారు. డీఆర్డీవో విద్యా చందన మాట్లాడుతూగ్రామస్థాయిలో నీటి సంరక్షణపై విస్తృత అవగాహన, పనుల నాణ్యత, శాఖల సమన్వయం కలిసి జాతీయస్థాయి గుర్తింపుకు దోహదపడ్డాయన్నారు. ఈ విజయం మొత్తం జిల్లా బృందం కృషికి ప్రతీక అని తెలిపారు.

## ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడల వేడుక ఘనంగా ప్రారంభం







చర్చ, పాల్వంచ:ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడలు ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి గిరిజన సంక్షేమ అధికారి జి.అశోక్ అధ్యక్షత వహించగా, గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, భద్రాచలం ప్రజాప్రతినిధి చల్ల వెంకట్రావు, ఆశ్వరావుపేట ప్రజాప్రతినిధి జారె ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ గిరిజన పాఠశాలల్లో క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం నూతన క్రీడలైన సాఫ్ట్‌బాల్, ఫుట్బాల్, వెయిట్ లిఫ్టింగ్ బరువెత్తుగత్తె వంటి విభాగాలను ఎంపిక చేసిన ఆశ్రమ పాఠశాలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతిభావంతులను గుర్తించి రాష్ట్ర స్థాయి సాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు భవిష్యత్తులో దేశస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు పాఠశాల దశ నుంచే క్రీడా సాధనను బలపరచాలని సూచించారు.
ఆశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని, శరీరానికి శక్తిని ఇస్తాయని, గెలుపుఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి అన్నారు.అనంతరం అతిథులు బాలక్రీడలను,సంప్రదాయ విలువిద్యా క్రీడలను ప్రారంభించారు.ఖమ్మం, వైరా, దుమ్ముగూడెం, మణుగూరు, పాల్వంచ, దమ్మపేట,ఇల్లందు 7జోన్ల విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డిడి విజయలక్ష్మి,క్రీడా అధికారి బొల్లి గోపాలరావు, దమ్మపేట ఎ టి డి ఓ చంద్రమో హన్, ఇల్లందు ఎటిడిఓ మరియు జిసిడిఓ మంగతాయారు,ఏ ఎస్ ఓ లు కోమరం వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, శంకర్ ,సీనియర్ పి డి లు బుగ్గ వెంకటేశ్వర్లు,ఏ.శ్రీనగేశ్, బాల సుబ్రమణ్యం,హరికృష్ణ, సైదులు, నరసయ్య, వీరాంజి, హర్షా, సక్రాం, ప్రసాద్, మోతిలాల్,పిఈటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే

- ఏక పక్షంగా కాల్చి చంపారు.
- కేంద్రం నరహత్యలకు పాల్పడుతోంది.
- ఈ ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




చర్చ, కొత్తగూడెం :మావోయిస్టు కేంద్రమిటీ సభ్యుడు మాడవి హిడ్మాతో పాటు మరో ఐదుగురిది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరుతో నరహత్యలకు పాల్పడుతోందని ఆవేదనవ్యక్తం చేశారు. అసలు ఎన్ కౌంటర్ అంటే ఇరు పక్షాలు ఎదురెదురుగా కాల్చుకునేది అని,కానీ ప్రస్తుతం హిడ్మా ఎన్ కౌంటర్ చూస్తుంటే వారిని పట్టుకుని తెచ్చి కాల్చి చంపినట్లుగా ఉందన, దానికి కట్టుకథ అల్లి ఎన్ కౌంటర్ అనే అందమైన పేరు పెడుతున్నారని మండిపడ్డారు. శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ పంతం పట్టి మరీ కాల్చి చంపుతున్నారని, 2026 మార్చి నెలాఖరు నాటికి మావోయిజాన్ని లేకుండా చేస్తామని చెప్పిన మోడిషాలు వారి చెప్పిన మాటకు సార్థకత చేకూరేలా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్ కౌంటర్ పాటు ఇప్పటి వరకు చోటు చేసుకున్న వలు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించి న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేయాలనిడిమాండ్ చేశారు.
బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించడం సరైంది కాదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే మంచిదే కాదనీ, ఏకపక్షంగా వ్యవహరిస్తూ కనీస అవకాశం ఇవ్వకుండా చేయడం మంచివద్దతి కాదన్నారు. దేశంలో బిజేపి అరాచక పాలన సాగిస్తోంది, గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మొట్టికాయ వేశారని, బిహార్ ఎన్నికల్లో ఓట్ల గల్లంతుకు పాల్పడటంతో పాటు అయినవారి ఓట్లను కలుపుకుని విజయ సాధించినట్లు చెప్పుకుంటున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఇది జంగిల్ రాజ్ పరిపాలనలా ఉందని యద్దేవా చేశారు. ఇప్పటికైనా బూటకపు ఎన్ కౌంటర్లు, మత గర్షణలకు, మతాలు, కులాల పేరుతో విభజనలకు స్వస్తి వలికి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, చంద్ర నరేంద్ర, వంట్టికొండ మల్లికార్జునరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, రత్నకుమారి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# మీకు ఈ అనారోగ్య సమస్యలు ఉన్నాయా.. అయితే ఏ పోషక పదార్థం లోపించిందో తెలుసుకోండి

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. పోషకాలు మనకు రోజూ లభిస్తేనే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా అడ్డు కోవచ్చు. అనేక విటమిన్లు, మినరల్స్, ఇతర సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటివి పోషకాల జాబితాకు చెందుతాయి. ఇవన్నీ కేవలం ఒకే ఆహారంలో ఉండవు. కనుక మనం రోజూ ఇవన్నీ ఉండే భిన్న రకాల ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. అయితే ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది ఇంట్లో సరిగ్గా తినడం లేదు. బయటి ఆహారమే ఎక్కువగా తింటున్నారు. దీంతో పోషకాలు సరిగ్గా లభించక పోషకాహార లోపం వస్తోంది. దీని వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయి.మన శరీరానికి అవసరం అయ్యే పోషకాలు లోపిస్తే వాటిని బట్టి భిన్న రకాల వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఒక్కో పోషకాహార లోపాన్ని బట్టి భిన్న రకాల వ్యాధులు వస్తుంటాయి. ఇక మన శరీరానికి అవసరం అయ్యే పోషకాల్లో మెగ్నిషియం కూడా ఒకటి. ఇది అనేక జీవక్రియలకు సహాయం చేస్తుంది. మన శరీరంలో మెగ్నిషియం లోపిస్తే అరచేతులు తరచూ చల్లగా మారుతుంటాయి. శరీరం కూడా చల్లగా ఉంటుంది. అలాగే దీర్ఘకాలంలో దీని వల్ల హైపో థైరాయిడిజం, గుండె సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎవరికైనా ఈ లక్షణాలు కనిపిస్తుంటే మెగ్నిషియం లోపం ఉన్నట్లు భావించాలి.




మెగ్నిషియం ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. అలాగే మన శరీరానికి కావల్సిన మరో ముఖ్యమైన పోషక పదార్థం జింక్. ఇది లోపిస్తే చర్మంపై తరచూ చారలు ఏర్పడుతుంటాయి. రోగ నిరోధక శక్తి తగ్గి తరచూ దగ్గు, జలుబు వస్తుంటాయి. జుట్టు బలహీనంగా మారి చిట్లిపోతుంది. చుంద్రు అధికంగా ఉంటుంది.విటమిన్ కె, విటమిన్ సి..ఇక మన శరీరంలో విటమిన్ కె లోపిస్తే చిన్న దెబ్బలకే తీవ్ర రక్తస్రావం అవుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టదు. రక్తస్రావం అవుతూనే ఉంటుంది. ఎముకలు బలహీనంగా మారుతాయి. చిన్న దెబ్బలకే విరిగిపోతాయి. అలాగే మన శరీరంలో విటమిన్ సి లోపిస్తే రోగ నిరోధక శక్తి తగ్గి తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. దంతాలు, చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుంది. అవి నొప్పిగా కూడా ఉంటాయి. చర్మంలో తేమ నశిస్తుంది. చర్మం పొడిగా మారి కాంతిహీనంగా కనిపిస్తుంది. అలాగే మెగ్నిషియం లోపించడం వల్ల తరచూ నిద్రలో కాలి పిక్కలు పట్టేస్తుంటాయి. విటమిన్ బి12 లోపం ఉన్నా కొందరిలో ఇలాగే జరుగుతుంది. మోకాళ్లు, కీళ్ల నొప్పులు, వాపులు తరచూ వస్తున్నా మెగ్నిషియం, విటమిన్ బి12 లోపించాయని అర్థం చేసుకోవాలి.అయోడిన్, విటమిన్ బి2..సాధారణంగా అయోడిన్ లోపం ఉంటే థైరాయిడ్ సమస్యలు వస్తుంటాయి. కొందరికి గొంతు దగ్గర థైరాయిడ్ గ్రంథి ఉండే ప్రాంతంలో వాపులు కూడా కనిపిస్తాయి. ఇది దీర్ఘకాలంలో హైపో లేదా హైపర్ థైరాయిడిజంకు దారి తీస్తుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారిలో అయోడిన్ కూడా లోపిస్తే థైరాయిడ్ మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలు ఉంటాయి. థైరాయిడ్ కు మందులను వాడుతున్నా కూడా థైరాయిడ్ నియంత్రణలోకి రావడం లేదు అంటే అయోడిన్ లోపం ఉందేమో చెక్ చేసుకుని మందులను వాడాలి. అందుకు తగిన ఆహారం తినాలి. ఇక జింక్ లోపం ఉన్నవారిలో కొందరికి గోర్ల మీద తెల్లని మచ్చలు కనిపిస్తుంటాయి. గోళ్లు పెళుసుగా మారి చిట్లిపోతుంటాయి. అలాగే విటమిన్ బి2 లోపం ఉంటే ముఖం లేదా ముక్కుపై, నుదుటి మీద ఎర్రని దద్దుర్లు వస్తుంటాయి. ఇక శరీరంలో క్రోమియం స్థాయిలు తగ్గితే కళ్లలో శుక్లాలు ఏర్పడుతాయి. అలాగే షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయి. కళ్ల కింద నల్లని వలయాలు వస్తాయి. నాలుక పాలిపోయి తెల్లగా ఉంటే ఐరన్ లోపం ఉన్నట్లు గుర్తించాలి.

## పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్







- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్

చర్చ,గోదావరిఖని: గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున రామగుండం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు,కార్పొరేషన్ పరిదిలో ని పలు డివిజన్లకు చెందిన 433 మంది కళ్యాణ లక్ష్మి,షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.4,33,50,228 - విలువైన చెక్కులను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం పేదింటి ఆడపడుచు తల్లిదండ్రులకు ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు.లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈశ్వర్ తో పాటు,లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ లక్షణాలు మీలో కనిపిస్తున్నాయా అయితే మీరు నీళ్లను సరిగ్గా తాగడం లేదని అర్థం



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. అలాగే రోజూ తగినంత నిద్ర ఉండాలి. తగినన్ని నీళ్లను కూడా తాగాలి. వేళకు భోజనం చేయాలి. అయితే చాలా మంది అన్నీ సరిగ్గానే పాటిస్తారు. కానీ పని ఒత్తిడి వల్ల, తీరిక లేని జీవితం వల్ల నీళ్లను సరిగ్గా తాగరు. కానీ రోజూ నీళ్లను కచ్చితంగా తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. నీళ్లను సరిగ్గా తాగకపోతే శరీరంలోని అవయవాలకు పోషణ సరిగ్గా లభించదు. దీంతో అనేక వ్యాధులు వస్తాయి. అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. కనుక నీళ్లను తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. అయితే మనం నీళ్లను సరిగ్గా తాగకపోతే మన శరీరం పలు సంకేతాలను, లక్షణాలను తెలియజేస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా మనం నీళ్లను సరిగ్గా తాగడం లేదు అన్న విషయాన్ని సులభంగా తెలుసుకోవచ్చు.నీళ్లను సరిగ్గా తాగకపోతే డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలో ద్రవాల శాతం తగ్గుతుంది. ముఖ్యంగా తలనొప్పి వస్తుంది. మీకు తరచూ తలనొప్పి వస్తుంటే అందుకు ఒత్తిడి, ఆందోళన కారణం కాకపోతే మీరు నీళ్లను సరిగ్గా తాగుతున్నారో లేదో చెక్ చేసుకోండి. నీళ్లను తాగకపోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురై శరీరంలోని ద్రవాలు బయటకు వెళ్లి తలనొప్పి వస్తుంది. కనుక నీళ్లను తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో తలనొప్పి రాకుండా చూసుకోవచ్చు. అలాగే మలబద్దకం సమస్య తరచూ వస్తున్నా కూడా నీళ్లను సరిగ్గా తాగడం లేదని అర్థం. నీటిని తాగకపోతే మలం గట్టిపడి మలబద్దకం ఏర్పడుతుంది. విరేచనం సాఫీగా అవదు. మలబద్దకం ఉన్నవారు నీళ్లను సరిగ్గా తాగుతున్నారో లేదో చెక్ చేసుకోవాలి. నీళ్లను సరిగ్గా తాగకపోతే వాటిని తాగడం అలవాటు చేసుకోవాలి. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది.బీపీ..నీళ్లను సరిగ్గా తాగకపోతే శరీరంలో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. రక్త ప్రసరణ సరిగ్గా జరగదు. దీంతో బీపీ పెరుగుతుంది. మీకు ఉన్నట్టుండి కొన్ని రోజులుగా బీపీ పెరిగినట్లు అనిపిస్తే మీరు నీళ్లను సరిగ్గా తాగుతున్నారో లేదో చెక్ చేసుకోండి.

## క్లౌడ్‌ఫ్లేర్ సర్వర్ డౌన్.. మళ్లీ మొరాయించిన ఎలాన్ మస్క్ 'ఎక్స్'



ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) మళ్లీ మొరాయిస్తున్నది. సాయంత్రం 5గంటల భారత్‌లో 'ఎక్స్' పని చేయడం లేదు. డిజిటల్ ప్లాట్‌ఫాట్స్ ట్రాకర్ వెబ్‌సైట్ అయిన డౌన్‌డెటెక్టర్‌లో వేలాది మంది వినియోగదారులు ఫిర్యాదు చేశారు. తమ అకౌంట్స్‌ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ రిపోర్ట్ చేశారు. 'ఎక్స్' యాప్‌తో పాటు వెబ్‌సైట్‌లో లాగిన్ చేయలేకపోతున్నామని పేర్కొన్నారు. పలువురు ఇంటర్నల్ సర్వర్ ఎర్రర్ సందేశం వస్తున్నట్లుగా తెలిపారు. భారత్‌తో పాటు అమెరికాలోనూ 'ఎక్స్'ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ యూజర్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలాచోట్ల ఎక్స్ పని చేయడం లేదని సమాచారం. అయితే, ఎక్స్ పని చేయకపోవడానికి క్లౌడ్‌ఫ్లేర్‌లోని సాంకేతిక సమస్య కారణంగా సమాచారం.అయితే, దీనిపై ఇప్పటి వరకు 'ఎక్స్' ఎలాంటి ప్రకటన జారీ చేయలేదు. పలువురు యూజర్లు ఇతర సోషల్ మీడియా వేదికగా ఎక్స్‌తో పాటు పలువురు వెబ్‌సైట్స్ సైతం పని చేయడం లేదని పేర్కొన్నారు. క్లౌడ్‌ఫ్లేర్‌లోని హోస్ట్ సర్వర్ డౌన్ అయ్యిందని ఓ యూజర్ తెలిపాడు. అదే సమయంలో వేలాది మంది డౌన్ డిటెక్టర్‌లోనూ సమస్యలను ఎదుర్కొంటున్నట్లుగా తెలిపారు. ఈ సాంకేతిక లోపం ప్రపంచవ్యాప్తంగా భారీగా కనిపిస్తున్నది. ఎక్స్ మొబైల్ యాప్ నుంచి 61 శాతం మంది ఫిర్యాదు చేయగా.. వెబ్‌సైట్ పని చేయడం లేదని 28శాతం, సర్వర్ కనెక్షన్ లోపాలు తలెత్తినట్లుగా చేసినట్లుగా డేటా పేర్కొంది.

## ఆరు రోజుల తర్వాత.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరు రోజుల లాభాల తర్వాత నష్టాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అమ్మకాలతో అస్థిరతకు గురయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం 85,042.37 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 85,042.41పాయింట్ల వద్ద గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 84,558.36 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. చివరకు 277.93 పాయింట్ల నష్టంతో 84,673.02 వద్ద స్థిరపడింది.నిఫ్టీ సైతం 103.40 పాయింట్లు తగ్గి 25,910.05 వద్ద ముగిసింది. నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం తగ్గింది. అయితే, నిఫ్టీ మిడ్‌క్యాప్ 61,220.25 పాయింట్ల సరికొత్త రికార్డు గరిష్ట స్థాయిని తాకిన తర్వాత 0.6 శాతం దిగువన ముగిసింది.

# 10 రోజుల్లో పంచాయతీ నోటిఫికేషన్

హైదరాబాద్, నవంబర్ 18: తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం సమావేశంలో డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహి ంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ వారోత్సవాల అనం తరం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి ంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు కల్పిస్తూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయిం చింది. అయితే మొదట గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. మార్చి 31లోపు 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి ముగియనుం డడంతో అప్పటిలోగా ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తోంది. అలా కుదరకపోతే.. గ్రామాలకు రావాల్సిన దాదాపు రూ.3వేల కోట్ల నిధులు కోల్పోతామని భావిస్తోంది ప్రభుత్వం. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. పార్టీ పరంగానూ 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.దీనిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేస్తోంది. మంత్రివర్గ సమావేశంలో గ్రామీణ పాలనను పునరుద్ధరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు.. అధికారులు దీనిపై కసరత్తు ముమ్మరం చేశారు.. అంతా సవ్యంగా జరిగితే.. వచ్చే పది రోజుల్లో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. డిసెంబర్



15లోపు మొత్తం ప్రక్రియ పూర్తిచేయాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ధేశించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 23% బీసీ రిజర్వేషన్లను మొత్తం రిజర్వేషన్లు 50%కు లోపే ఉండేలా గ్రామాల వారీగా పునర్విభజన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేక కమిషన్‌కు రిజర్వేషన్ల ఖరారుపై ఆదేశాలు పంపనుంది. ఈ ప్రక్రియకు వారం రోజులు పట్టే అవకాశం ఉందని అంచనా. కమిషన్ నివేదిక వచ్చేనాటికి రెండు%-%మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుంది.పం చాయతీ ఎన్నికలు పార్టీ రహితం అయినప్పటికీ, పార్టీ తరఫున పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యుల ఎంపికలో కనీసం 42% బీసీలను ఇవ్వాలని, అవసరమైతే 60% వరకు అవకాశమి వ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లకు స్పష్టంగా తెలియజేయా లని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారు.ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామీణ సంస్థలకు కేటాయించాల్సిన రూ.3,000 కోట్ల ఆర్థిక సంఘ నిధులు కోల్పోయే ప్రమాదం ఉందన్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ వేగవం తమైన నిర్ణయం తీసుకుంది.సుప్రీం, హైకోర్టు మార్గదర్శ కాలతో.రిజర్వేషన్లలో 50% పరిమితిని దాటకూడదన్న హైకోర్టు, సుప్రీంకోర్టు సూచనల నేపథ్యంగా ప్రత్యేక కమిషన్‌నే రిజర్వేషన్ల ఖరారుకు బాధ్యుల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 24న హైకోర్టు పరిశీలన అనంతరం వచ్చే క్యాబినెట్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు.డిసెంబర్ 8%-%9: తెలంగాణ గ్లోబల్ సమ్మిట్డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఫ్యూచర్ సిటీలో జరిగే ఈ సమ్మిట్ కోసం ప్రజాభవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న ప్రజాపాలనా విజయోత్సవాల ఏర్పాట్లను కూడా సమీక్షించారు.తదుపరి క్యాబినెట్ సమావేశం ఈ నెల 29న జరుగుతుంది. ఇందులో సమగ్ర విద్యుత్ విధానంపై ధీమామంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులు విడిగా సమావేశమై జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వచ్చిన విజయంపై చర్చించారు. ఈ గెలుపు ప్రజలు ప్రభుత్వ పనితీరు పట్ల చూపించిన విశ్వాసానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. బీసీలు, ముస్లింలు, సెటిలర్ల ఓటు బ్యాంక్ పార్టీకి మరింత బలం ఇదే ఉత్సాహంతో రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ విజయం సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎయిర్‌పోర్ట్ టెర్మినల్స్‌లో బ్లాస్ట్ జరుగుతుంది గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్




హైదరాబాద్, నవంబర్ 18: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరచూ బాంబు బెదిరింపు కలకలం రేపుతోంది. బాంబు ఉన్నట్లు మెయిల్ రావడంతో విమానాశ్రయ సిబ్బంది అలర్ట్ అయి తనిఖీలు చేయడం.. ఆ తరువాత అవి ఫేక్ అని తేలడం జరుగుతూనే ఉంది. అయితే ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు వార్తలతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇప్పుడు తాజాగా మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తమయ్యారు.(మంగళవారం) ఉదయం 10:05 గంటలకు ఎయిర్‌పోర్టులో బాంబు ఉన్నట్లుగా మెయిల్ వచ్చింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్స్‌లో బ్లాస్ట్ జరుగుతుందని ప్రయాణికులను వెంటనే ఖాళీ చేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్‌లో హెచ్చరించారు. కసబ్‌ను మైనర్‌గా విచారణ చేయకుండానే ఉరి తీశారని మెయిల్‌లో రాశారు. ఈరోజు ఆపరేషన్ కోసం లాజిస్టిక్స్ సిద్ధం చేయడానికి 3 నెలలు పట్టిందని మెయిల్ సారాంశం.హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌లో ఉన్న ముస్లింలు, మహిళలు, పిల్లలను ఖాళీ చేయాలని కోరుతూ మెయిల్ పంపారు. దీంతో విమానాశ్రయ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే ఎయిర్‌పోర్టులో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మెయిల్ ఎవరు పంపారు?.. ఎక్కడి నుంచి వచ్చింది అనే దానిపై కూడా విమానాశ్రయ సిబ్బంది ఆరా తీసే పనిలో ఉన్నారు.

# కుట్ర చేసే బయటకు పంపారు

ఖమ్మం, నవంబర్ 18: కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు.రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైం దన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేక పోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకా శం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్సర్ చేయి ంచుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు.కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలం



గాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మకమైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు.జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని. డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పాతర్లపాడులో సామినేని రామారావు దారుణ హత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రామారావు హత్యపై డీజీపీని కలువనున్నట్లు కవిత తెలిపారు. హత్యా రాజకీయాలు సరికాదన్నారు. (బుధవారం) హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సమస్యలపై సింగరేణి భవన్‌ను ముట్టడించబోతున్నామని ప్రకటించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టు స్థిరీకరించి రైతాంగానికి సాగు నీరు అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి వచ్చే వరకు వారి తరఫున పోరాడుతామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని.. సీసీఐతో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది



గంగాధర, నవంబర్ 18 : ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దోపిడీ చేస్తుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకంపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ దళారుల బెడదను నివారించి, మద్దతు ధర అందించడం కోసం నాడు కేసీఆర్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు.ప్రభుత్వమే నేరుగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, వారం రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా రైతులు ఇబ్బంది పడకుండా పకడ్బందీగా కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల ఇబ్బందితో రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకోవడానికి మొగ్గు చూపుతున్నారని దుయ్యబట్టారు.ప్రభుత్వ కొనుగోళు కేంద్రంలో ధాన్యం తూకం వేసే సమయంలోనే తరుగు పేరుతో బస్తాకు అదనంగా రెండున్నర కిలోలు తూకం వేస్తుందన్నారు. మిల్లులకు తరలించిన తర్వాత వెయిట్ లాస్ పేరుతో వారికి పది బస్తాల వరకు కట్ చేసి రైతులను దోపిడీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

## బ్రిలియంట్ కాలేజీలో రూ. 1.07 కోట్ల చోరీ




హైదరాబాద్ : హైదరాబాద్ నగర శివార్లలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కాలేజీలో రూ. 1.07 కోట్ల నగదు చోరీకి గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నెల రోజుల తర్వాత ముగ్గురు దొంగలు పట్టుబడ్డారు. ఈ ముగ్గురిలో ఒకరు మైనర్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.మంగళవారం ఉదయం కొత్తగూడ ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద కదలికలతో తిరుగుతున్న రాజ్ మనోహర్ పవార్(22), రితిక్ మోహితే(24), 16 ఏండ్ల బాలుడు ఉన్నారు. మరో ముగ్గురు దినేశ్ మెహితే, అరుణ్ మోహితే అలియాస్ కలూ, విలాస్ చోహన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రాజ్ మనోహర్‌ది గుజరాత్, రితిక్‌ది మధ్యప్రదేశ్ అని పోలీసులు తేల్చారు. రితిక్ న్యాయ విద్య అభ్యసిస్తున్నట్లు తేలింది.ఈ దోపిడీ గ్యాంగ్ నగర శివార్లలోని కాలేజీలపై కన్నేసింది. ఈ క్రమంలో అక్టోబర్ 10వ తేదీన గూగుల్ మ్యాప్ ద్వారా బ్రిలియంట్ ఇంజినీరింగ్ కాలేజీని గుర్తించి, అక్కడికి వెళ్లారు. అర్ధరాత్రి వరకు అక్కడున్న చెట్ల పొదల్లో మకాం వేశారు. అనంతరం కాలేజీలోకి చొరబడి.. అల్మారాను పగులగొట్టారు. అందులో ఉన్న రూ. 1.07 కోట్ల నగదును అపహరించారు. అనంతరం దొంగలందరూ రూ. 17.8 లక్షల చొప్పున పంచుకున్నారు. రాచకొండ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగల ఆచూకీ కోసం గాలించారు. మొత్తానికి ఇవాళ కొత్తగూడ ఎక్స్ రోడ్డులో దొంగలు పట్టుబడ్డారు. వారి నుంచి రూ. 37.05 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

# పత్తికి మద్దతు ధర ఇవ్వాల్సిందే

వరంగల్, నవంబర్ 18: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికిమాజీ మంత్రి హరీష్ రావువార్నింగ్ ఇచ్చారు. పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపో వడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవై సార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి



రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయో త్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫా నుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రైతులకు ఇబ్బందులు



కరీంనగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణగా పత్తి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం పత్తి రైతులను ఆదుకోవాలని కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. పత్తి విక్రయాలకు సీసీఐ అనేక కొర్రీలు పెట్టిందని, వీటి గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో తాను సివిల్ సప్లయ్ మినిస్టర్‌గా పని చేసినపుడు దొడ్డు వడ్లు తీసుకోమని కేంద్రం కొర్రీలు పెడితే రాష్ట్ర కేబినెట్ మొత్తం 11 రోజులు ఢిల్లీలో ఉండి సమస్యను పరిష్కరించామని గుర్తు చేశారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఢిల్లీ వెళ్లి సీసీఐతో కొట్లాడి రాష్ట్ర రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పత్తి అమ్ముకోకుండా.. మిల్లర్లు కొనకుండా సీసీఐ అనేక కొర్రీలు పెట్టిందని, ఈ కారణంగానే జిన్నింగ్ మిల్లులు మూత పడ్డాయని అన్నారు. సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోళ్లు సరిగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల పక్షాన తమ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల పత్తి స్తాలు మోసుకుంటూ కలెక్టరేట్‌కు వచ్చారు. మెయిన్ గేటు వద్ద గంటపాటు ధర్నా నిర్వహించారు.. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# 200 రోజుల పాటు వారందరికీ ఫ్రీగా పాల పంపిణీ

హైదరాబాద్, నవంబర్ 18: తెలంగాణ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోంది. మరీ ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థుల కోసం అనేక సంస్కరణలు అమలు చేస్తోంది. అలానే గర్భవతులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలమైన పౌష్టికాహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది. వీటితో పాటు రాష్ట్రంలో చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. దీని ద్వారా 200 రోజుల పాటు ప్రీ స్కూల్ పిల్లలందరికీ ఉచితంగా పాలు పంపిణీ చేయనుంది. ఆ వివరాలు..తెలంగాణ రాష్ట్రంలో చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉచితంగా పాలు పంపిణీ చేయాలని భావిస్తోంది. అంటే రాష్ట్రంలో 3-6 ఏళ్ల మధ్య వయస్సు గల చిన్నారులకు ఫ్రీగా పాలు పంపిణీ చేయనున్నారు. దీనిలో భాగంగా.. సంవత్సరంలో సుమారు 200 రోజుల పాటు రోజూ 100 మి.లీ 'విజయా డెయిరీ' పాలు పంపిణీ చేయాలంటూ.. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రుతి ఓజా ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమం అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం.. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు.. లీటర్ 'విజయా



డెయిరీ డబుల్ టోన్డ్ యూహెచ్‌టీ టెట్రా' పాల ప్యాకెట్లను పంపిణీ చేయనుంది. ఆ పాలను వేడి చేసి పంచదార లేదా బెల్లం కలిపి.. గోరు వెచ్చగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు అందించాల్సి ఉంటుంది. అయితే ముందుగా ములుగు జిల్లా కేంద్రంలో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకంపై క్షేత్రస్థాయి ఉద్యోగులు, పిల్లల తల్లిదండ్రుల నుంచి అభిప్రాయం సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రంలో భాగంగా మంత్రి సీతక్క.. సోమవారం నాడు.. ములుగులోని కృష్ణ కాలనీ ప్రీ-స్కూల్ పిల్లలకు పాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి సీతక్క చెప్పారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అలానే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత వారిలా చూసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# ఓటమికి బాధ్యత నాదే, పొరపాట్లు సరిచేసుకుంటాం



**పాట్నా:** బిహార్ ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడంతో ఓటమి చవిచూసిన పార్టీలు ఇందుకు కారణాలను విశ్లేషించుకుంటున్నాయి. తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగిన ప్రశాంత్ కిషోర్ 'జన్ సురాజ్' పార్టీ ఖాతా కూడా తెరవకుండానే ఘోర వైఫల్యాన్ని చవిచూసింది. దీనిపై తొలిసారిగా మీడియా సమావేశంలో మంగళవారంనాడు ఆయన స్పందించారు. నిజాయితీగా తాము చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, పార్టీ ఓటమికి తాను పూర్తి బాధ్యత వహిస్తున్నానని చెప్పారు. తప్పులను సరిచేసుకుని మరింత బలంగా ముందుకు వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని చెప్పారు. ఒకరోజు మౌన వ్రతం'మావైపు నుంచి చాలా పాజిటివ్‌గా పనిచేశాం. కానీ ఎక్కడో పొరపాటు జరిగింది. ప్రభుత్వాన్ని మార్చడంలో విఫలమయ్యాం. ప్రజలను అర్థం చేసుకోవడంలో విఫలమైనందుకు నేనే బాధ్యత తీసుకుంటున్నాను. ఆత్మపరిశీలన చేసుకుంటాం. ఒకరోజు మౌనవ్రతం పాటిస్తున్నాను' అని అన్నారు.ఓట్లు రాకపోవడం నేరం కాదుతాము పొరపాట్లు చేసి ఉండవచ్చునీ, అయితే ఎలాంటి నేరం చేయలేదని, ఓట్లు సాధించలేకపోవడం నేరం కాదని ప్రశాంత్ కిషోర్ అన్నారు. 'కుల రాజకీయాలకు పాల్పడలేదు. హిందూ-ముస్లిం విభజన కథనాల చెప్పలేదు. విష ప్రచారం సాగించలేదు. పేదలు, అమాయక ప్రజల ఓట్లు కొనుగోలు చేయడమనే నేరానికి పాల్పడలేదు. అలాంటి పనులు చేసినవాళ్లు అందుకు తగిన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. అభిమన్యుడిని యుద్ధంలో చంపినా మహాభారతంలో వారికి విజయం దక్కలేదు. న్యాయం వైపు ఉన్నవారే గెలిచారు. విజయం మావైపే ఉంది' అని ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు.ఎన్డీయే గెలుపు కారణమదేస్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక ప్రభుత్వం ప్రజల కోసం రూ.40,000 కోట్లు ఖర్చుచేస్తామని ప్రకటించడం ఇదే మొదటిసారని, ఆ కారణంగానే ఎన్డీయే ఘనవిజయం సాధించిందని ప్రశాంత్ కిషోర్ అన్నారు. 'రూ.10,000కు ఓటర్లు అమ్ముడు పోయినట్టు జనం చెబుతున్నారు. అది నిజం కాదు. ప్రజలు తమ భవిష్యత్తును, పిల్లల భవిష్యత్తును అమ్ముకోలేదు. ఈ చర్చ ఇలా సాగుతూనే ఉంటుంది. కొందరు ఎన్నికల కమిషన్ తప్పిదాలకు పాల్పడిందని చెబుతున్నారు. వాళ్ల వాదన వాళ్లది. కానీ, ప్రతీ నియోజకవర్గంలోనూ కనీసం 60,000 నుంచి 62,000 మందికి రూ.10,000 ఇచ్చారు. రూ.2 లక్షల రుణాలు ఇస్తామని వాగ్దానం చేసారు. ఎన్డీయే అధికారంలోకి వస్తేనే లోన్లు వస్తాయని విధి నిర్వహణలో ఉన్న అధికారులు ప్రచారం చేశారు. జీవికా దీదీలకు ప్రచార బాధ్యతలు అప్పగించారు' అని ప్రశాంత్ కిషోర్ తెలిపారు.పోస్టే తీసుకోలేదు.. దేనికి రిజైన్ చేయాలి?మీడియా అడిగిన ఒక ప్రశ్నకు ప్రశాంత్ కిషోర్ స్పందిస్తూ, పార్టీలో తాను ఎలాంటి పదవి తీసుకోలేదని, అలాంటప్పుడు ఏ పదవికి రాజీనామా చేయాలని ప్రశ్నించారు. బీహార్‌ను వదిలిపెడతానని తాను చెప్పలేదని, రాజకీయాలు చేయనని మాత్రమే చెప్పానని, ఆ మాటమీదే ఉన్నానని అన్నారు. కాగా, ఇటీవల ఎన్నికల వైఫల్యం అనంతరం ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు వాగ్దానం చేసినట్టుగా 1.5 కోట్ల మంది ప్రజలకు రూ.2 లక్షల చొప్పున ఇస్తామన్న హామీని నితీష్ ప్రభుత్వం నిలబెట్టుకుంటే తాను నిశ్చయంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పారు.

# ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ కేసు ఉమర్‌కు సాయం చేసింది ఇతడే




**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్ర కోట దగ్గర కారు బాంబు బ్లాస్ట్ జరిగిన సంగతి తెలిసిందే. ఉమర్ అనే వ్యక్తి నవంబర్ 10వ తేదీన ఐ20 కారుతో ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఉమర్‌తో సంబంధం ఉన్నవారిని ఎన్ఐఏ అరెస్ట్ చేస్తోంది. ఇప్పటి వరకు 10కి పైగా మందిని అదుపులోకి తీసుకుంది. తాజాగా, ఉమర్ ఆత్మాహుతి దాడిలో కీలకంగా వ్యవహరించిన వ్యక్తిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. అతడికి సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు వెల్లడించింది. ఈ మేరకు ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఎన్ఐఏ తెలిపిన వివరాలు ప్రకారం.. ఎర్రకోట దగ్గర బాంబు బ్లాస్ట్‌కు పాల్పడ్డ ఉమర్‌కు సహకరించిన వ్యక్తిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది.అతడిని జమ్మూకాశ్మీర్‌కు చెందిన జాసిర్ బిలాల్ వాణి అలియాస్ డానిష్‌గా గుర్తించింది. జాసిర్ బిలాల్ వాణిని జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకుంది. ఉమర్ బాంబు దాడి చేయడానికి అవసరమైన టెక్నికల్ సపోర్టును జాసిర్ బిలాల్ వాణి అందించాడు. కారు బాంబు దాడి కోసం మాత్రమే కాకుండా పలు చోట్ల దాడులు చేయటం కోసం ఉమర్‌తో కలిసి అతడు పని చేశాడు. డ్రోన్స్‌ను మాడిఫై చేయడానికి, రాకెట్లు తయారు చేయడానికి ప్రయత్నించాడు. వాటి సాయంతో ఉగ్రవాదులు దాడులకు పాల్పడాలని చూశారు.ఎర్రకోట బాంబు దాడి వెనకున్న కుట్రల గురించి తెలుసుకోవడానికి ఎన్ఐఏ అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. యాంటీ టెర్రర్ ఏజెన్సీ ఉగ్రదాడిలో భాగమైన వారి కోసం జమ్మూకాశ్మీర్‌లో ముమ్మురంగా సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తోంది.జాసిర్ బిలాల్ వాణి తొలి ఫొటో.ఎన్ఐఏ అధికారుల అదుపులో ఉన్న జాసిర్ బిలాల్ వాణి ఫొటో ఒకటి పలు జాతీయ మీడియాల్లో ప్రచురితం అయింది. జాసిర్ బిలాల్ వాణి అరెస్ట్ అయిన తర్వాత వెలుగులోకి వచ్చిన మొదటి ఫొటో అంటూ ప్రచారం జరుగుతోంది.

# బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని ఈసీ నిరూపించుకోవాల్సిందే




**న్యూఢిల్లీ, నవంబర్ 18:** బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) వెంటనే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈసీ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తీవ్ర విచారకరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ దుర్విని యోగం చేస్తోందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ జరుగుతున్న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో మంగళవారం దిల్లీలో ఖర్గే భేటీ అయ్యారు. ఈ సమావే శంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్, ఆయా రాష్ట్రాలు/యూటీల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంఛార్జ్‌లు, ఏఐసీసీ కార్యదర్శులు, సీఎల్పీ నేతలు పాల్గొన్నారు. ఈ వివరాల తో ఎక్స్ వేదికగా ఖర్గే ఓ ట్వీట్ చేశారు.'ఈసీ మౌనంగా సహకరి స్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది"12 రాష్ట్రాలు/యూటీల లో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై మేం పార్టీపరం గా సమీక్ష నిర్వహించాం. ఓటర్ల జాబితా సమగ్రత దెబ్బతిన కుండా చూడటానికి మేం కట్టుబడి ఉంటాం. దీనిపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదు. ప్రజాస్వామిక సంస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసం సన్నగిల్లుతున్న వేళ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ నిర్వహిస్తున్న తీరు చాలా బాధ కలిగించేలా ఉంది. ఈ తరుణంలో బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని వెంటనే నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఏ అధికార పార్టీకీ తలొగ్గకుండా, కేవలం భారత ప్రజలకు విధేయతగా ఉంటామని చేసిన రాజ్యాంగ ప్రమాణాన్ని ఈసీ గుర్తుంచుకోవాలి. ఓట్లచోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రం గా ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ వాడుకుం టోందని మేం బలంగా నమ్ముతున్నాం. ఒకవేళ ఇలాంటి మార్గాన్ని ఈసీ ఎంచుకొని ఉంటే, ఈ వైఫల్యం పాలనాపరమైన అంశానికి పరిమితం కాదు. ఓ తప్పుకు ఈసీ మౌనంగా సహకరిస్తు న్నట్లుగా భావించాల్సి వస్తుంది' అని ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.ఒక్క తప్పుడు యత్నం జరిగినా వెలుగులోకి తెస్తాం : ఖర్గే'ఎస్ ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీలలో మా కార్యకర్తలు, బూత్ లెవల్ అధికా రులు, జిల్లా/నగర/బ్లాక్ స్థాయి అధ్యక్షులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ ఒక్క తప్పుడు ప్రయత్నం జరిగినా, మేం తప్పకుండా వెలుగులోకి తెస్తాం. బోగస్ ఓట్ల చేరికను అడ్డుకుంటాం. వాస్తవిక ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోకుండా చూస్తాం. ప్రజాస్వామిక సంస్థలను దుర్వినియోగం చేసి ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించే యత్నాలను కాంగ్రెస్ అడ్డుకొని తీరుతుంది' అని ఖర్గే స్పష్టం చేశారు.

# ఆత్మహుతి దాడి అంటే బలిదాన ఆపరేషన్



**ఢిల్లీ :** ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడుకు కారణమైన ఉమర్ నబీ ఆ పేలుడు గురించి మాట్లాడుతున్న వీడియో ఒకటి బయట పడింది. ఆ వీడియోలో అతడు ఆత్మాహుతి దాడి గురించి ప్రస్తావించాడు. ఆత్మహుతి దాడిని అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని, వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్ అని మరణానికి భయపడ వద్దని రెచ్చగొట్టేలా ఉమర్ వ్యాఖ్యానించాడు. ఈ కేసు దర్యాప్తులో బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ 6న భారీ పేలుళ్లకు ఉమర్ నబీ ప్రణాళిక రచించినట్లు అధికారులు గుర్తించారు. అల్-ఫలాహ్ విశ్వవిద్యాలయంలో ఏర్పడిన ఈ టెర్రర్ మాడ్యూల్ గత ఏడాది నుంచి ఓ సూసైడ్ బాంబర్ కోసం అన్వేషిస్తున్నట్టు సంబంధిత అధికారి తెలిపారు. అందుకోసం డాక్టర్ ఉమర్ నబీ ముమ్మరంగా ప్రయత్నించినట్టు వెల్లడించారు. ఈ కేసులో అరెస్టయిన నిందితుల విచారణలో ఉమర్ ఓ కరడుగట్టిన ఉగ్రవాది అని తమ కార్యకలాపాల కోసం ఓ ఆత్మాహుతి బాంబర్ అవసరమని అతడు చెప్పినట్లు తెలిసింది.జమ్ము కశ్మీర్? పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఉమర్ తండ్రి, దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు. అయితే, శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమర్, ఎంబీబీఎస్, ఎండీ (మెడిసన్) పూర్తి చేశాడు. కొన్నాళ్లు జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా పనిచేశాడు. అనంతరం హరియాణా ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్రవాద భావజాలానికి గురైన డాక్టర్లలో ఉమర్ కూడా ఒకడు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఉగ్రవాద ఆపరేషన్‌లో పలువురు డాక్టర్లను భద్రతాధికారు లు అరెస్టు చేయగా, వారితో ఉమర్‌కు కూడా సంబంధాలు ఉన్నాయని అధికారులు గుర్తించా రు. అరెస్టయిన డా.అదిల్‌కు ఉమర్ సన్నిహితుడు అని, గతంలో వీరిద్దరూ అనంత్‌నాగ్‌లో కలిసి పనిచేసినట్లు తెలిపారు. వారి అరెస్టు నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్, ఈ పేలుడుకు పాల్పడినట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు ప్లాన్అంతేకా కుండా ఉమర్ నబీ దేశంలోని పలు ప్రాంతాల్లో ఉగ్ర దాడులు చేయడం గురించి ప్రతిసారీ ఉద్వేగభరితంగా మాట్లాడేవాడని తెలుస్తోంది. డాక్టర్ ఆదిల్, ముజమ్మిల్?తో కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను అతడు సేకరిస్తున్నట్లు సమాచారం. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు దర్యాప్తులో తేలింది.

# దిల్లీ స్కూల్స్ కోర్టులకు బాంబు బెదిరింపులుఅధికారులు హై అలెర్ట్




**దిల్లీ:** పేలుడు ఘటన తర్వాత మరోసారి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపాయి. కోర్టులు, విద్యాసంస్థలే లక్ష్యంగా కొందరు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. వాటిలో రెండు సీఆర్‌పీఎఫ్ స్కూల్స్ ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు చేపట్టారు.మంగళవారం ఉదయం 9గంటల సమయంలో బాంబు బెదిరింపుల మెసేజ్‌లు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. తీస్? హజారీ, సాకేత్? కోర్టులు లక్ష్యంగా దిల్లీ పోలీసులకు మెయిల్స్ వచ్చినట్లు చెప్పారు. అంతేకాకుండా ద్వారక, ప్రశాంత్ విహార్?లోని రెండు సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయని అన్నారు. అది కూడా జైషే మహ్మద్? పేరుతో వచ్చినట్లు పేర్కొన్నారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ముమ్మర సోదాలు నిర్వహిస్తున్నారు. కోర్టు ప్రాంగణాలతో పాటు సీఆర్‌పీఎఫ్ పాఠశాలనను ఖాళీ చేయించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ద్వారక, సాకేత్ పటియాలా హౌస్? రోహిణి కోర్టుల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ప్రస్తుతం దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బెదిరింపులకు పాల్పడిన వారిని కనుగొనేందుకు దర్యాప్తు చేపట్టారు.నవంబర్ 10న దిల్లీలోని ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు ఘటన జరిగింది. ఆ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది మరణించగా, అనేకమంది గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత రాజధాని దిల్లీలోనే కాకుండా ఎన్?సీఆర్? పరిసర ప్రాంతాల్లో కూడా భద్రతను పెంచారు. ప్రధాన షాపింగ్ మాల్స్, రద్దీగా ఉండే ప్రాంతాల్లో తరుచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎర్రకోట పేలుడు జరిగిన వారం రోజుల్లోనే దేశ రాజధానిలో బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టిస్తుంది.నవంబర్ 12న దేశవ్యాప్తంగా కొన్ని ఇండిగో, ఎయిర్ ఇండియా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. గురుగ్రామ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాలయానికి గుర్తుతెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్స్ పంపించారు. అందులో దిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న పలు ఇండిగో విమానాల్లో బాంబులు అమర్చినట్లు పేర్కొన్నారు. మొత్తం దిల్లీ, ముంబయి సహా ఐదు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌లైన్స్ అధికారులు ఆయా విమానాశ్రయాల అధికారులు తనిఖీలు చేపట్టారు.మొదట కోల్‌కతా నుంచి ముంబయికి వెళ్లనున్న ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపులు వచ్చాయి.

# రాష్ట్రపతిని కలువనున్న మందకృష్ణ ఎందుకంటే



**న్యూఢిల్లీ, నవంబర్ 18:** చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాపై జరిగిన దాడి విషయాన్ని రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. త్వరలోనే రాష్ట్రపతిని కలుస్తామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం లేఖ రాశామని చెప్పారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాపై దాడి జరిగిన తర్వాత తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన చేశామన్నారు. గల్లీ నుంచి ఉద్యమాన్ని ఢిల్లీ దాకా తీసుకువచ్చామని ఆయన చెప్పారు.రాజ్యాంగంలో ఉన్న వ్యవస్థలు విధి నిర్వహణలో విఫలం అయ్యాయని.. నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. నిర్లక్ష్యం వహిస్తున్న వ్యవస్థలను సరిచేయాల్సిన బాధ్యత రాష్ట్రపతిదే అని వెల్లడించారు. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత రాష్ట్రపతి దే అని అన్నారు. రాజ్యాంగంలో ఉన్న వ్యవస్థలు విఫలమవుతున్నప్పుడు రాజ్యాంగ పరిరక్షకురాలుగా వ్యవస్థలపై చర్యలు తీసుకోవడానికి అధికారం రాష్ట్రపతికే ఉంటుందని వెల్లడించారు.సీజేఐపై జరిగిన దాడిని ప్రపంచం చూసి ందన్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాతో ప్రమాణస్వీకారం చేయించింది రాష్ట్రపతి అని అన్నారు. వ్యవస్థలను సరిచేసి దళితులకు న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

# చిన్నారుల మిస్సింగ్‌పై సుప్రీంకోర్టు ఆందోళన




**ఢిల్లీ, నవంబరు18:** ఇటీవల పలు రాష్ట్రాల్లో చిన్నారుల మిస్సింగ్ పై మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. చిన్నారుల మిస్సింగ్‌పై న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. (మంగళవారం) చిన్నారుల మిస్సింగ్ అంశంపై విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేసింది న్యాయస్థానం. ప్రతి ఎనిమిది నిమిషాలకొక చిన్నారి మిస్ అవుతున్నారనే వార్తలు వస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న తెలిపారు.ఈ క్రమంలో దత్తత నిబంధనలు సరళీకృతం చేయాలని సూచించారు. పిల్లల దత్తత నిబంధనలు కఠినతరంగా ఉండటం వల్ల అక్రమ పద్ధతుల్లో దత్తత తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు నాగరత్న. చిన్నారుల మిస్సింగ్ అంశంపై జిల్లాకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలని గత విచారణలో సూచించింది సుప్రీంకోర్టు. తెలంగాణలో అక్రమ దత్తత వ్యవహారంలో పలు కేసులు బయటకు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. ఈ విషయంపై అన్ని రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహించేందుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి.

# షేక్ హసీనాకు మరణశిక్షపై శశిథరూర్ కీలక వ్యాఖ్యలు



**బంగ్లాదేశ్:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆ దేశానికి చెందిన అంతర్జాతీయ నేర ట్రైబ్యునల్‌మరణశిక్ష విధించడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హసీనాకు మరణశిక్ష విధించడం చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు.థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. హసీనాకు మరణశిక్ష విధించడం సరైందని తాను భావించడం లేదన్నారు. ఏ కేసులో అయినా ప్రతిఒక్కరికీ తమను తాము సమర్థించుకుంటూ వాదించే అవకాశం ఉంటుందని, ఆ తర్వాత ఇలాంటి మరణశిక్ష విధించాలని అభిప్రాయపడ్డారు. వేరే దేశానికి చెందిన న్యాయవ్యవస్థ, అంతర్గత విషయాలపై తాను వ్యాఖ్యానించడం సరైనది కాదని, కానీ తాజా తీర్పు చాలా ఆందోళనకరంగా ఉందని అన్నారు.గత ఏడాది బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన తెలిపారు. ఇది చివరకు దేశవ్యాప్త తిరుగుబాటుకు దారితీసింది. ఈ నిరసనల నేపథ్యంలో హసీనా తన పదవికి రాజీనామా చేసి భారత్‌కు వచ్చారు. అనంతరం బంగ్లాలో మహ్మద్‌యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది.స్వదేశంలో జరిగిన ఆందోళనలను అణిచివేసేందుకు హసీనా అమానవీయంగా వ్యవహరించారని ఆమెపై కేసులు నమోదయ్యాయి. దీనిపై తాజాగా విచారణ జరిపిన ఐసీటీ.. హసీనాను దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. ఈ క్రమంలో హసీనాను తమకు అప్పగించాలంటూ యూనస్ ప్రభుత్వం భారత్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ తీర్పును హసీనా పక్షపాతమని, రాజకీయ ప్రేరేపితమని అన్నాం

# నకిలీ ఎమ్మెల్యే అరెస్ట్



**ఉత్తర్‌ప్రదేశ్ :** సమాజంలో ఎక్కడ చూసినా నకిలీ తాండవిస్తోంది. తినే తిండి నుంచి కట్టుకునే బట్ట వరకు అన్నీ ఫేక్ పుట్టుకొస్తున్నాయి. నకిలీ మనుషులు కూడా హల్‌చల్ చేస్తున్నారు. పోలీసులం అని.. రాజకీయ నాయకులం అని.. ప్రభుత్వ అధికారులం అని.. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు చెందిన వారిమి అంటూ చాలా మంది మోసాలు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓ వ్యక్తి.. తాను ఎమ్మెల్యే అంటూ దౌర్జన్యానికి దిగాడు. ఏకంగా ఒక ఖరీదైన హోటల్‌కు వెళ్లి డబ్బులు చెల్లించకుండా బస చేస్తున్నాడు. అలా 18 రోజుల పాటు ఉన్నా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. దీంతో ఆ హోటల్ ఓనర్.. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వాళ్లు వచ్చి విచారణ జరపడంతో.. ఆ నకిలీ ఎమ్మెల్యే బాగోతం బయటపడింది.ఉత్తర్‌ప్రదేశ్ లోని ఆగ్రా జిల్లా సదర్ కోత్వాలీ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక వ్యక్తి తాను ఎమ్మెల్యేనని చెప్పుకొని ఓ హోటల్‌లో 18 రోజుల పాటు అద్దె చెల్లించకుండా బస చేశాడు. ఈ ఘటనలో ఢిల్లీకి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీలోని తుగ్లకాబాద్‌కు చెందిన వినోద్, అతని సోదరుడు మనోజ్‌లను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. వినోద్ తాను ఒక ఎమ్మెల్యేనని.. హోటల్ యజమాని పవన్‌ను నమ్మించాడు. ఇలా 18 రోజుల పాటు ఆ హోటల్ రూమ్‌ను తీసుకుని అద్దె చెల్లించకుండా ఉంటున్నాడు.అయితే రూమ్ అద్దె డబ్బులు హోటల్ యజమాని పవన్ అడిగిన ప్పుడు. వినోద్ తన పలుకుబడిని చూపించే ప్రయత్నాలు చేశాడు. దీంతో హోటల్ యజమాని పవన్. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇద్దరు వ్యక్తులు 18 రోజులుగా హోటల్‌లో బస . అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీబీ) ఇమ్రాన్.. వారిలో ఒకరు తమను తాము ఎమ్మెల్యేగా అద్దె చెల్లించడానికి నిరాకరించినట్లు హోటల్ యజమాని ఫిర్యాదు చేశారని తెలిపారు.

# జల్ సంచయ్ జన్ భాగీదారీ జాతీయ అవార్డును సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

- కేంద్ర జలశక్తి శాఖ మంత్రి పటిల్ చేతుల మీదుగా అవార్డు అంధుకున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం:నీటి సంరక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాధించిన విశేష ఫలితాలకు గాను ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్ జన్ భాగీదారీ' జాతీయ అవార్డు దక్కింది. ఈ అవార్డును కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి.ఆర్. పటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డీఆర్డీవో విద్యా చందనతో కలిసి మంగళవారం న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయంతో 29,103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయస్థాయి మూడో జోన్‌లో కేటగిరీ 3లో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చిన ప్రజల భాగస్వామ్యం, గ్రామస్థాయి




సంస్థల చురుకుదనం, శాఖల సమన్వయం కారణంగానే ఈ జాతీయ అవార్డు సాధ్యమైందన్నారు. జల్ సంచయ్ జన్ భాగీదారీ కార్యక్రమం కేవలం ప్రభుత్వ ప్రాజెక్ట్ కాకుండా, నీటి విలువపై ప్రజల్లో అవగాహన పెంచిన సామూహిక జల సంరక్షణ ఉద్యమంగా మారింది అని అన్నారు. జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ పనులు భూగర్భ జలాల పెంపు, చెరువులు వాగుల పునరుద్ధరణ, వ్యవసాయ నీటి భద్రతను గణనీయంగా మెరుగుపరిచాయి అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంకుడు గుంతల త్రవ్వకాన్ని భారీ ఎత్తున చేపట్టడం ద్వారా వర్షపు నీరు వృథాగా కాకుండా భూగర్భ జలాలుగా మారేందుకు, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రోడ్ల పక్కన నీరు నిల్వ అయ్యే ప్రదేశాలు, గ్రామ స్థాయి సంస్థల వద్ద ఇంకుడు గుంతలను విస్తృతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు వర్షపు నీటిని నేలలోకి వెళ్లి, గ్రామాల్లో నీటి లభ్యతను పెంచడంలో, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి అని అభిప్రాయపడ్డారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేయడం, గ్రామస్థాయి ప్రజల అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణం. భవిష్యత్తులో కూడా చెరువుల పునరుద్ధరణ, వాగుల అభివృద్ధి, వర్షపు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలను మరింత వేగవంతం చేస్తామని కలెక్టర్ అన్నారు. డీఆర్డీవో విద్యా చందన మాట్లాడుతూగ్రామస్థాయిలో నీటి సంరక్షణపై విస్తృత అవగాహన, పనుల నాణ్యత, శాఖల సమన్వయం కలిసి జాతీయస్థాయి గుర్తింపుకు దోహదపడ్డాయన్నారు. ఈ విజయం మొత్తం జిల్లా బృందం కృషికి ప్రతీక అని తెలిపారు.

# ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడల వేడుక ఘనంగా ప్రారంభం








పాల్వంచ:ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడలు ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి గిరిజన సంక్షేమ అధికారి జి.అశోక్ అధ్యక్షత వహించగా, గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, భద్రాచలం ప్రజాప్రతినిధి చల్ల వెంకట్రావు, అశ్వరావుపేట ప్రజాప్రతినిధి జారె ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ గిరిజన పాఠశాలల్లో క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం నూతన క్రీడలైన సాఫ్ట్‌బాల్, ఫుట్బాల్, వెయిట్ లిఫ్టింగ్ బరువెత్తుగత్తె వంటి విభాగాలను ఎంపిక చేసిన ఆశ్రమ పాఠశాలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతిభావంతులను గుర్తించి రాష్ట్ర స్థాయి సాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు భవిష్యత్తులో దేశస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు పాఠశాల దశ నుంచే క్రీడా సాధనను బలపరచాలని సూచించారు.
అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని, శరీరానికి శక్తిని ఇస్తాయని, గెలుపుఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి అన్నారు.అనంతరం అతిథులు బాలక్రీడలను,సంప్రదాయ విలువిద్యా క్రీడలను ప్రారంభించారు.ఖమ్మం, వైరా, దుమ్ముగూడెం, మణుగూరు, పాల్వంచ, దమ్మపేట,ఇల్లందు 7జోన్ల విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డిడి విజయలక్ష్మి,క్రీడా అధికారి బొల్లి గోపాలరావు, దమ్మపేట ఎ టి డి ఓ చంద్రమోహన్, ఇల్లందు ఎటిడిఓ మరియు జిసిడిఓ మంగతాయారు,ఏ ఎస్ ఓ లు కోమరం వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, శంకర్ ,సీనియర్ పి డి లు బుగ్గ వెంకటేశ్వర్లు,ఏ.శ్రీనగేశ్, బాల సుబ్రమణ్యం,హరికృష్ణ, సైదులు, నరసయ్య, వీరాంజి, హర్జా, సక్రాం, ప్రసాద్, మోతిలాల్,పిఈటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ బూటకువు ఎన్ కౌంటరే

- ఏక పక్షంగా కాల్చి చంపారు.
- కేంద్రం నరహత్యలకు పాల్పడుతోంది.
- ఈ ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




కొత్తగూడెం :మావోయిస్టు కేంద్రమిటీ సభ్యుడు మాడవి హిడ్మాతో పాటు మరో ఐదుగురిది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరుతో నరహత్యలకు పాల్పడుతోందని ఆవేదనవ్యక్తం చేశారు. అసలు ఎన్ కౌంటర్ అంటే ఇరు పక్షాలు ఎదురెదురుగా కాల్చుకునేది అని,కానీ ప్రస్తుతం హిడ్మా ఎన్ కౌంటర్ చూస్తుంటే వారిని పట్టుకుని తెచ్చి కాల్చి చంపినట్లుగా ఉందన, దానికి కట్టుకథ అల్లి ఎన్ కౌంటర్ అనే అందమైన పేరు పెడుతున్నారని మండిపడ్డారు. శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ పంతం పట్టి మరీ కాల్చి చంపుతున్నారని, 2026 మార్చి నెలాఖరు నాటికి మావోయిజాన్ని లేకుండా చేస్తామని చెప్పిన మోడిషాలు వారి చెప్పిన మాటకు సార్థకత చేకూరేలా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్ కౌంటర్ పాటు ఇప్పటి వరకు చోటు చేసుకున్న వలు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించి న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేయాలనిడిమాండ్ చేశారు.
బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించడం సరైంది కాదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే మంచిదే కాదనీ, ఏకపక్షంగా వ్యవహరిస్తూ కనీస అవకాశం ఇవ్వకుండా చేయడం మంచివద్దతి కాదన్నారు. దేశంలో బిజెపి అరాచక పాలన సాగిస్తోంది, గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మొట్టికాయ వేశారని, బిహార్ ఎన్నికల్లో ఓట్ల గల్లంతుకు పాల్పడటంతో పాటు అయినవారి ఓట్లను కలుపుకుని విజయ సాధించినట్లు చెప్పుకుంటున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఇది జంగిల్ రాజ్ పరిపాలనలా ఉందని యద్దేవా చేశారు. ఇప్పటికైనా బూటకపు ఎన్ కౌంటర్లు, మత గర్షణలకు, మతాలు, కులాల పేరుతో విభజనలకు స్వస్తి పలికి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నలిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, చంద్ర నరేంద్ర, వంట్టికొండ మల్లికార్జునరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, రత్నకుమారి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# మీకు ఈ అనారోగ్య సమస్యలు ఉన్నాయా.. అయితే ఏ పోషక పదార్థం లోపించిందో తెలుసుకోండి

మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. పోషకాలు మనకు రోజూ లభిస్తేనే అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాం. ఎలాంటి రోగాలు రాకుండా అడ్డు కోవచ్చు. అనేక విటమిన్లు, మినరల్స్, ఇతర సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటివి పోషకాల జాబితాకు చెందుతాయి. ఇవన్నీ కేవలం ఒకే ఆహారంలో ఉండవు. కనుక మనం రోజూ ఇవన్నీ ఉండే భిన్న రకాల ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. అయితే ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా చాలా మంది ఇంట్లో సరిగ్గా తినడం లేదు. బయటి ఆహారమే ఎక్కువగా తింటున్నారు. దీంతో పోషకాలు సరిగ్గా లభించక పోషకాహార లోపం వస్తోంది. దీని వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయి.మన శరీరానికి అవసరం అయ్యే పోషకాలు లోపిస్తే వాటిని బట్టి భిన్న రకాల వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఒక్కో పోషకాహార లోపాన్ని బట్టి భిన్న రకాల వ్యాధులు వస్తుంటాయి. ఇక మన శరీరానికి అవసరం అయ్యే పోషకాల్లో మెగ్నిషియం కూడా ఒకటి. ఇది అనేక జీవక్రియలకు సహాయం చేస్తుంది. మన శరీరంలో మెగ్నిషియం లోపిస్తే అరచేతులు తరచూ చల్లగా మారుతుంటాయి. శరీరం కూడా చల్లగా ఉంటుంది. అలాగే దీర్ఘకాలంలో దీని వల్ల హైపో థైరాయిడిజం, గుండె సమస్యలు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎవరికైనా ఈ లక్షణాలు కనిపిస్తుంటే మెగ్నిషియం లోపం ఉన్నట్లు భావించాలి.




మెగ్నిషియం ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. అలాగే మన శరీరానికి కావల్సిన మరో ముఖ్యమైన పోషక పదార్థం జింక్. ఇది లోపిస్తే చర్మంపై తరచూ చారలు ఏర్పడుతుంటాయి. రోగ నిరోధక శక్తి తగ్గి తరచూ దగ్గు, జలుబు వస్తుంటాయి. జుట్టు బలహీనంగా మారి చిట్లిపోతుంది. చుండ్రు అధికంగా ఉంటుంది.విటమిన్ కె, విటమిన్ సి..ఇక మన శరీరంలో విటమిన్ కె లోపిస్తే చిన్న దెబ్బలకే తీవ్ర రక్తస్రావం అవుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకట్టదు. రక్తస్రావం అవుతూనే ఉంటుంది. ఎముకలు బలహీనంగా మారుతాయి. చిన్న దెబ్బలకే విరిగిపోతాయి. అలాగే మన శరీరంలో విటమిన్ సి లోపిస్తే రోగ నిరోధక శక్తి తగ్గి తరచూ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. దంతాలు, చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుంది. అవి నొప్పిగా కూడా ఉంటాయి. చర్మంలో తేమ నశిస్తుంది. చర్మం పొడిగా మారి కాంతిహీనంగా కనిపిస్తుంది. అలాగే మెగ్నిషియం లోపించడం వల్ల తరచూ నిద్రలో కాలి పిక్కలు పట్టేస్తుంటాయి. విటమిన్ బి12 లోపం ఉన్నా కొందరిలో ఇలాగే జరుగుతుంది. మోకాళ్లు, కీళ్ల నొప్పులు, వాపులు తరచూ వస్తున్నా మెగ్నిషియం, విటమిన్ బి12 లోపించాయని అర్థం చేసుకోవాలి.అయోడిన్, విటమిన్ బి2..సాధారణంగా అయోడిన్ లోపం ఉంటే థైరాయిడ్ సమస్యలు వస్తుంటాయి. కొందరికి గొంతు దగ్గర థైరాయిడ్ గ్రంథి ఉండే ప్రాంతంలో వాపులు కూడా కనిపిస్తాయి. ఇది దీర్ఘకాలంలో హైపో లేదా హైపర్ థైరాయిడిజంకు దారి తీస్తుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారిలో అయోడిన్ కూడా లోపిస్తే థైరాయిడ్ మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలు ఉంటాయి. థైరాయిడ్ కు మందులను వాడుతున్నా కూడా థైరాయిడ్ నియంత్రణలోకి రావడం లేదు అంటే అయోడిన్ లోపం ఉందేమో చెక్ చేసుకుని మందులను వాడాలి. అందుకు తగిన ఆహారం తినాలి. ఇక జింక్ లోపం ఉన్నవారిలో కొందరికి గోర్ల మీద తెల్లని మచ్చలు కనిపిస్తుంటాయి. గోళ్లు పెళుసుగా మారి చిట్లిపోతుంటాయి. అలాగే విటమిన్ బి2 లోపం ఉంటే ముఖం లేదా ముక్కుపై, నుదుటి మీద ఎర్రని దద్దుర్లు వస్తుంటాయి. ఇక శరీరంలో క్రోమియం స్థాయిలు తగ్గితే కళ్లలో శుక్లాలు ఏర్పడుతాయి. అలాగే షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయి. కళ్ల కింద నల్లని వలయాలు వస్తాయి. నాలుక పాలిపోయి తెల్లగా ఉంటే ఐరన్ లోపం ఉన్నట్లు గుర్తించాలి.

## పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్







గోదావరిఖని: గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రోజున రామగుండం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు,కార్పొరేషన్ పరిదిలో ని పలు డివిజన్లకు చెందిన 433 మంది కళ్యాణ లక్ష్మి,షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.4,33,50,228 – విలువైన చెక్కులను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం పేదింటి ఆడపడుచు తల్లిదండ్రులకు ఎంతగానే ఉపయోగపడుతుందన్నారు.లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఈశ్వర్ తో పాటు,లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ లక్షణాలు మీలో కనిపిస్తున్నాయా అయితే మీరు నీళ్లను సరిగ్గా తాగడం లేదని అర్థం

మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. అలాగే రోజూ తగినంత నిద్ర ఉండాలి. తగినన్ని నీళ్లను కూడా తాగాలి. వేళకు భోజనం చేయాలి. అయితే చాలా మంది అన్నీ సరిగ్గానే పాటిస్తారు. కానీ పని ఒత్తిడి వల్ల, తీరిక లేని జీవితం వల్ల నీళ్లను సరిగ్గా తాగరు. కానీ రోజూ నీళ్లను కచ్చితంగా తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. నీళ్లను సరిగ్గా తాగకపోతే శరీరంలోని అవయవాలకు పోషణ సరిగ్గా లభించదు.




దీంతో అనేక వ్యాధులు వస్తాయి. అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుంది. కనుక నీళ్లను తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. అయితే మనం నీళ్లను సరిగ్గా తాగకపోతే మన శరీరం పలు సంకేతాలను, లక్షణాలను తెలియజేస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా మనం నీళ్లను సరిగ్గా తాగడం లేదు అన్న విషయాన్ని సులభంగా తెలుసుకోవచ్చు.నీళ్లను సరిగ్గా తాగకపోతే డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలో ద్రవాల శాతం తగ్గుతుంది. ముఖ్యంగా తలనొప్పి వస్తుంది. మీకు తరచూ తలనొప్పి వస్తుంటే అందుకు ఒత్తిడి, ఆందోళన కారణం కాకపోతే మీరు నీళ్లను సరిగ్గా తాగుతున్నారో లేదో చెక్ చేసుకోండి. నీళ్లను తాగకపోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురై శరీరంలోని ద్రవాలు బయటకు వెళ్లి తలనొప్పి వస్తుంది. కనుక నీళ్లను తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో తలనొప్పి రాకుండా చూసుకోవచ్చు. అలాగే మలబద్దకం సమస్య తరచూ వస్తున్నా కూడా నీళ్లను సరిగ్గా తాగడం లేదని అర్థం. నీటిని తాగకపోతే మలం గట్టిపడి మలబద్దకం ఏర్పడుతుంది. విరేచనం సాఫీగా అవదు. మలబద్దకం ఉన్నవారు నీళ్లను సరిగ్గా తాగుతున్నారో లేదో చెక్ చేసుకోవాలి. నీళ్లను సరిగ్గా తాగకపోతే వాటిని తాగడం అలవాటు చేసుకోవాలి. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది.బీపీ..నీళ్లను సరిగ్గా తాగకపోతే శరీరంలో రక్త సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. రక్త ప్రసరణ సరిగ్గా జరగదు. దీంతో బీపీ పెరుగుతుంది. మీకు ఉన్నట్టుండి కొన్ని రోజులుగా బీపీ పెరిగినట్లు అనిపిస్తే మీరు నీళ్లను సరిగ్గా తాగుతున్నారో లేదో చెక్ చేసుకోండి.

## క్లౌడ్‌ఫ్లేర్ సర్వర్ డౌన్.. మళ్లీ మొరాయించిన ఎలాన్ మస్క్ 'ఎక్స్'

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) మళ్లీ మొరాయిస్తున్నది. సాయంత్రం 5గంటల భారత్‌లో 'ఎక్స్' పని చేయడం లేదు. డిజిటల్ ప్లాట్‌ఫాట్స్ ట్రాకర్ వెబ్‌సైట్ అయిన డౌన్‌డెటెక్టర్‌లో వేలాది మంది వినియోగదారులు ఫిర్యాదు చేశారు. తమ అకౌంట్స్‌ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ రిపోర్ట్ చేశారు. 'ఎక్స్' యాప్‌తో పాటు వెబ్‌సైట్‌లో లాగిన్ చేయలేకపోతున్నామని పేర్కొన్నారు. పలువురు ఇంటర్నల్ సర్వర్ ఎర్రర్ సందేశం వస్తున్నట్లుగా తెలిపారు. భారత్‌తో పాటు అమెరికాలోనూ 'ఎక్స్'ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ యూజర్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలాచోట్ల ఎక్స్ పని చేయడం లేదని సమాచారం. అయితే, ఎక్స్ పని చేయకపోవడానికి క్లౌడ్‌ఫ్లేర్‌లోని సాంకేతిక సమస్య కారణంగా సమాచారం.అయితే, దీనిపై ఇప్పటి వరకు 'ఎక్స్' ఎలాంటి ప్రకటన జారీ చేయలేదు. పలువురు యూజర్లు ఇతర సోషల్ మీడియా వేదికగా ఎక్స్‌తో పాటు పలువురు వెబ్‌సైట్స్ సైతం పని చేయడం లేదని పేర్కొన్నారు. క్లౌడ్‌ఫ్లేర్‌లోని హోస్ట్ సర్వర్ డౌన్ అయ్యిందని ఓ యూజర్ తెలిపాడు. అదే సమయంలో వేలాది మంది డౌన్ డిటెక్టర్‌లోనూ సమస్యలను ఎదుర్కొంటున్నట్లుగా తెలిపారు. ఈ సాంకేతిక లోపం ప్రపంచవ్యాప్తంగా భారీగా కనిపిస్తున్నది. ఎక్స్ మొబైల్ యాప్ నుంచి 61 శాతం మంది ఫిర్యాదు చేయగా.. వెబ్‌సైట్ పని చేయడం లేదని 28శాతం, సర్వర్ కనెక్షన్ లోపాలు తలెత్తినట్లుగా చేసినట్లుగా డేటా పేర్కొంది.



## ఆరు రోజుల తర్వాత.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరు రోజుల లాభాల తర్వాత నష్టాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అమ్మకాలతో అస్థిరతకు గురయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం 85,042.37 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 85,042.41పాయింట్ల వద్ద గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 84,558.36 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. చివరకు 277.93 పాయింట్ల నష్టంతో 84,673.02 వద్ద స్థిరపడింది.నిఫ్టీ సైతం 103.40 పాయింట్లు తగ్గి 25,910.05 వద్ద ముగిసింది. నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం తగ్గింది. అయితే, నిఫ్టీ మిడ్‌క్యాప్ 61,220.25 పాయింట్ల సరికొత్త రికార్డు గరిష్ట స్థాయిని తాకిన తర్వాత 0.6 శాతం దిగువన ముగిసింది.

చర్చ
తెలుగు దిన పత్రిక
బుధవారం,
నవంబర్ 19, 2025






# పాకిస్తాన్ సంచలన విజయం

రైజింగ్ స్టార్ ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్తాన్ షాహీన్స్, యూఏఈ జట్ల మధ్య జరిగిన 9వ మ్యాచ్‌లో పాకిస్తాన్ సంచలన విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలర్లు చూపించిన ఆధిపత్యం మామూలుగా లేదు. యూఏఈ జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేయడంతో పాటు, పాకిస్తాన్ బ్యాటర్లు కేవలం 32 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ జట్టు బ్యాటింగ్ ఎంచుకోవడం పూర్తిగా తప్పుగా నిరూపించబడింది. పాకిస్తాన్ బౌలర్లు తొలి ఓవర్ నుంచే వికెట్లు తీయడం మొదలుపెట్టారు. యూఏఈ బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. దీంతో యూఏఈ జట్టు కేవలం 18 ఓవర్లలోనే 59 పరుగులు చేసి ఆలౌట్ అయింది. యూఏఈ తరఫున సయ్యద్ హైదర్ 19 బంతుల్లో 20 పరుగులు చేయగా, మహమ్మద్ ఫరాజుద్దీన్ 12 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మిగిలిన బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయారు. పాకిస్తాన్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్ అద్భుతంగా రాణించాడు. సూఫియాన్ ముకీమ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 12 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అహ్మద్ డానియాల్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. మాజ్ సదాకత్ కూడా 2 వికెట్లు తీశాడు. వీరే కాకుండా, షాహిద్ అజీజ్, అరఫాత్ మిన్హాస్, ముహమ్మద్ షాజాద్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. పాకిస్తాన్ జట్టుకు 60 పరుగుల సులువు లక్ష్యం లభించింది. ఈ లక్ష్యాన్ని పాకిస్తాన్ కేవలం 5.2 ఓవర్లలోనే, ఒక వికెట్ కోల్పోయి ఛేదించి వేసింది. అంటే, లక్ష్యాన్ని చేరుకోవడానికి వారికి కేవలం 32 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ మాజ్ సదాకత్ 15 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి నాటౌట్‌గా నిలిచాడు. మరో బ్యాటర్ గాజీ ఘోరీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా వెనుదిరిగాడు. ఈ అద్భుతమైన విజయంతో పాకిస్తాన్ షాహీన్స్ గ్రూప్ బిలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. అంతకుముందు భారత్ మరియు ఒమన్ జట్లను కూడా పాకిస్తాన్ ఓడించింది.

# బవుమా అరుదైన రికార్డు..




సొంతగడ్డ స్పిన్ పిచ్ మనకు అడ్డా! అలాంటి చోట, 124 పరుగుల టార్గెట్‌ను ఛేదించలేక టీమ్‌ఇండియా కుప్పకూలడం ఫ్యాన్స్‌కు పెద్ద షాక్. 15 ఏళ్ల తర్వాత మన గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ గెలిచి చరిత్ర సృష్టించింది. అయితే, ఈ ఓటమి కంటే ఎక్కువగా ఇప్పుడు సౌతాఫ్రికా కెప్టెన్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. అతను కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో కూడా గెలిచాడు. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఒక అరుదైన రికార్డును కొనసాగిస్తున్నాడు. అతను టెస్ట్ కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు సౌతాఫ్రికా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. బవుమా మొత్తం 11 టెస్టులకు నాయకత్వం వహించగా, అందులో 10 మ్యాచ్‌లలో సౌతాఫ్రికా గెలిచింది, మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అతని కెప్టెన్సీలోనే ఆస్ట్రేలియాపై డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా గెలిచారు. ఇప్పుడు టీమ్‌ఇండియా లాంటి బలమైన జట్టును సొంత గడ్డపై ఓడించి, తన అజేయమైన రికార్డును కొనసాగించడం విశేషం. ఈ మ్యాచ్ ఓటమికి పూర్తిగా భారత బ్యాటర్లదే బాధ్యత. 124 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్‌ఇండియా, కేవలం 93 పరుగులకే కుప్పకూలింది. 30 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. మన టాప్ ఆర్డర్ పూర్తిగా ఫెయిల్ అయింది. యశస్వి జైస్వాల్ (0), కేఎల్ రాహుల్ (1), కెప్టెన్ రిషభ్ పంత్ (2), ధ్రువ్ జురెల్ (13) దారుణంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (31), రవీంద్ర జడేజా (18), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినా, అది విజయానికి సరిపోలేదు. స్పిన్ పిచ్‌పై సౌతాఫ్రికా స్పిన్నర్లు చెలరేగిపోయారు. ఈ పిచ్‌ను ఇండియా స్పిన్నర్లు (జడేజా, అక్షర్, కుల్దీప్) కోసం తయారుచేశారు. కానీ, మన స్పిన్నర్ల కంటే సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మరోవైపు కేశవ్ మహారాజ్ కూడా కీలక వికెట్లు తీశాడు. మన బ్యాటర్లు సొంత పిచ్‌పైనే స్పిన్‌ను ఆడలేక చేతులెత్తేయడం విమర్శలకు తావిస్తోంది. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా మన గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవడం ఇదే తొలిసారి. ఓటమి తర్వాత కెప్టెన్ రిషభ్ పంత్ మాట్లాడుతూ, “మేము ఈ లక్ష్యాన్ని ఛేదించాల్సింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఒత్తిడి పెరిగిపోయింది” అని ఒప్పుకున్నాడు. అయితే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం పిచ్‌ను వెనకేసుకొచ్చాడు. “ఇది ఆడలేని వికెట్ ఏమీ కాదు. మాకు కచ్చితంగా ఇలాంటి వికెట్లే కావాలి. క్యూరేటర్ మాకు పూర్తి సపోర్ట్ ఇచ్చాడు” అని అన్నాడు. అంటే, మనకు కావాలని స్పిన్ పిచ్ తయారు చేయించుకుని, మనమే అందులో ఫెయిల్ అయ్యామని గంభీర్ పరోక్షంగా ఒప్పుకున్నాడు. ఇది గత 6 హోమ్ టెస్టుల్లో ఇండియాకు 4వ ఓటమి కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా గెలిచిందంటే, దానికి కెప్టెన్ బవుమా బ్యాటింగ్ కూడా ఒక కారణం. రెండో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా 93/7తో, కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు ఇండియా త్వరగా వికెట్లు తీస్తుందనుకుంటే, కెప్టెన్ బవుమా (55 నాటౌట్) అడ్డుగోడలా నిలబడ్డాడు.

# బాబర్ పై కొరడా ఝుళిపించిన ఐసీసీ

పాకిస్తాన్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ అజామ్ పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్య తీసుకుంది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని లెవల్ 1 నిబంధనను ఉల్లంఘించినందుకు గాను, బాబర్ అజామ్‌పై అతని మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించారు. ఈ సంఘటన శ్రీలంకతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో జరిగింది. ఆటగాళ్ల క్రమశిక్షణ విషయంలో ఐసీసీ ఎంత కఠినంగా ఉంటుందో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. రావల్పిండిలో నవంబర్ 16న జరిగిన పాకిస్తాన్ %జం% శ్రీలంక మూడో వన్డే మ్యాచ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. పాకిస్తాన్ బ్యాటింగ్ చేస్తున్న 21వఓవర్‌లో, బాబర్ అజామ్ అవుట్ అయిన తర్వాత క్రీజ్ వదిలి వెళ్లే ముందు తన బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టాడు (లేదా బంతిని స్టంప్స్‌పై కొట్టాడు). ఈ చర్యను ఐసీసీ ఆచార నియమావళిలోని ఆర్టికల్ 2.2 ఉల్లంఘనగా పరిగణించారు. ఈ




ఆర్టికల్ అంతర్జాతీయ మ్యాచ్‌ల సమయంలో క్రికెట్ పరికరాలు, మైదాన పరికరాలు లేదా ఫిట్టింగ్‌లను దుర్వినియోగం చేయకుండా ఉండాలని చెబుతుంది. జరిమానాతో పాటు బాబర్ అజామ్ క్రమశిక్షణ రికార్డులో ఒక డీమెరిట్ పాయింట్ కూడా యాడ్ చేశారు. గత 24 నెలల కాలంలో బాబర్ అజామ్‌కు ఇది మొదటి తప్పిదం. మైదానంలో ఉన్న అంపైర్లు, థర్డ్ అంపైర్, ఫోర్త్ అంపైర్ ఈ ఆరోపణలను నమోదు చేశారు. ఆ తర్వాత ఐసీసీ ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీ అయిన అలీ నఖ్వీ జరిమానాను ప్రతిపాదించారు. బాబర్ అజామ్ తన తప్పును అంగీకరించడంతో, ఎలాంటి అధికారిక విచారణ అవసరం లేకుండానే జరిమానాను ఆమోదించారు. ఈ మూడో వన్డే మ్యాచ్‌లో పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రీలంక జట్టు 45.2 ఓవర్లలో కేవలం 211 పరుగులకే ఆలౌట్ అయింది. సదీరా సమరవిక్రమ 48 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లలో మహమ్మద్ వసీం జూనియర్ 3 వికెట్లు తీశాడు. పాకిస్తాన్ 44.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి గెలిచింది. పాకిస్తాన్ తరఫున ఫఖర్ జమాన్ 55 పరుగులు, మహమ్మద్ రిజ్వాన్ 61 పరుగులు, హుస్సేన్ తలత్ అజేయంగా 42 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్ జెఫ్రీ వాండర్సే 3 వికెట్లు పడగొట్టాడు.

# రెండో టెస్ట్ కోసం ప్యాడ్‌ను తీసేసి ప్రాక్టీస్!

సౌతాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 30 పరుగుల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లు సౌతాఫ్రికా స్పిన్నర్ల బౌలింగ్‌లో పరుగులు తీయడానికి చాలా కష్టపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు భారత జట్టు ఇప్పుడు వినూత్నంగా, చాలా సాహసోపేతమైన ప్రాక్టీస్ విధానాన్ని మొదలుపెట్టింది. ఈ స్పెషల్ ట్రైనింగులో ఆటగాళ్లకు గాయాలయ్యే ప్రమాదం ఉన్నా, దాన్ని లెక్కచేయకుండా బ్యాటర్లు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. గువహతిలో నవంబర్ 22 నుంచి జరగబోయే రెండో టెస్టుకు ముందు టీమ్ ఇండియా అనుసరిస్తున్న ఈ గంభీరమైన ప్లాన్ వివరాలు చూద్దాం. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్టులో వైఫల్యం తర్వాత, భారత బ్యాటర్లు ప్రత్యేకంగా స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఒక వినూత్న వ్యూహాన్ని అనుసరించారు. బ్యాట్స్‌మెన్‌లు ఒక ప్యాడ్‌ను తీసేసి (ముందు కాలుకు ఉండే ప్యాడ్) సుమారు మూడు గంటల పాటు స్పిన్నర్ల బౌలింగ్‌ను ఎదుర్కొని ప్రాక్టీస్ చేశారు. ముందు కాలుకు ప్యాడ్ లేకుండా బ్యాటింగ్ చేయడం అంటే, బంతి కాలికి లేదా ఇతర భాగాలకు తగిలితే గాయమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది ఒక పాత పద్ధతి. దీని ద్వారా బ్యాట్స్‌మెన్‌లు బంతిని



కేవలం తమ ముందు ప్యాడ్‌తో అడ్డుకోవడానికి ప్రయత్నించకుండా, బ్యాట్‌ను మాత్రమే ఉపయోగించి ఆడటానికి అలవాటు పడతారు. భారత లెఫ్ట్ హ్యాండర్లలో బ్యాక్ ఫుట్‌పైకి వెళ్లి ఆడే ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాక్టీస్ వారికి స్పిన్నర్ల బౌలింగ్‌ను ముందుకు వచ్చి ఆడటానికి, ప్యాడ్‌ను కాకుండా బ్యాట్‌ను ఎక్కువగా ఉపయోగించడానికి సహాయపడుతుంది. సోమవారం జరిగిన ఐచ్ఛిక ప్రాక్టీస్ సెషన్‌కు సీనియర్ సభ్యుల్లో రవీంద్ర జడేజా సహా కేవలం ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే హాజరయ్యారు. లెఫ్ట్ హ్యాండర్ సాయి సుదర్శన్ ముందు కాలుకు ప్యాడ్ లేకుండా దాదాపు మూడు గంటల పాటు సాధన చేశాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉండటంతో, సుదర్శన్ అతని స్థానాన్ని భర్తీ చేసే ఛాన్స్ ఉంది. మొదటి టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడి, ఆశించిన స్థాయిలో రాణించని ధ్రువ్ జురెల్ కూడా సుదర్శన్ లాగే ఒక ప్యాడ్ తీసి ప్రాక్టీస్ చేశాడు. గువహతి టెస్ట్‌లో కూడా టీమ్ మేనేజ్‌మెంట్ అతన్ని అదే పాత్రలో కొనసాగించే అవకాశం ఉంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సీతాంశు కోటక్ దగ్గరుండి సుదర్శన్ ప్రాక్టీస్‌ను పర్యవేక్షించారు. బ్రేక్ సమయంలో గంభీర్ వారిద్దరితో ఎక్కువ సమయం మాట్లాడటం కనిపించింది. స్పిన్నర్లకు వ్యతిరేకంగా ధైర్యంగా ఆడినప్పటికీ, ఈ ఇద్దరు బ్యాటర్లు పేస్ బౌలర్లను ఎదుర్కోవడంలో మాత్రం కొద్దిగా ఇబ్బంది పడ్డారు. పేస్ బౌలర్ల ముందు సుదర్శన్, జురెల్ అప్పుడప్పుడు ఇబ్బంది పడ్డారు. నెట్ బౌలర్ల స్వింగ్ బంతులకు కూడా వారి బ్యాట్‌కు ఎడ్జ్ తగలడం గమనించవచ్చు. గిల్ రెండో టెస్ట్ ఆడటం దాదాపు అసాధ్యం కావడంతో, యువ ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డిని సౌత్ ఆఫ్రికా ఎ తో జరుగుతున్న ఇండియా ఎ సిరీస్ నుంచి వెనక్కి పిలిపించి, కోల్‌కతాకు తీసుకువచ్చారు.

# టెస్ట్ క్రికెట్‌ను ఖూనీ చేస్తున్నారు

**• మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్**

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా ఎదుర్కొన్న పరాజయంపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా 93 పరుగులకే కుప్పకూలడంపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ర్యాంక్ టర్నర్లను తయారు చేస్తూ టెస్ట్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేస్తున్నారని జట్టు యాజమాన్యంపై మండిపడ్డారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. “టెస్ట్ క్రికెట్‌కు %=ఖా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు




గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు” అని ఆరోపించారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. “టెస్ట్ క్రికెట్‌కు %=ఖా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు” అని ఆరోపించారు. ఇలాంటి పిచ్‌లపై ఆడటం వల్ల ఆటగాళ్లు ఏ మాత్రం ఎదగరని హర్భజన్ అభిప్రాయపడ్డారు. మీరు గానుగెద్దులా ఒకేచోట తిరుగుతున్నారే తప్ప ముందుకు వెళ్లడం లేదని భజ్జీ మండిపడ్డారు. బ్యాటర్లకు పరుగులు ఎలా చేయాలో కూడా తెలియని విధంగా పిచ్‌లను తయారుచేస్తున్నారని అన్నారు. నైపుణ్యంతో కాకుండా పిచ్ వల్లే వికెట్లు పడుతుంటే.. సమర్థుడైన బౌలర్‌కు, బ్యాటర్‌కు తేడా ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. తొలి టెస్టులో రెండో రోజే 15 వికెట్లు పడటం, మూడో రోజు రెండు సెషన్లలోపే మ్యాచ్ ముగియడంతో పిచ్‌పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి.

# గంభీర్ వల్లే టీమిండియాకు ఓటమి

**• టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్**

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా విజయాలు అందుకోలేకపోతుందని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ చేరాడు. నేరుగా గంభీర్‌పై విమర్శలు చేయకపోయినా.. టీమిండియా మేనేజ్‌మెంట్ కారణంగానే ఘోర పరాజయాలను ఎదుర్కొంటుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా జట్టు వాతావరణం దెబ్బతిన్నదని, టీమ్‌లో ఒక్క ప్లేయర్ కూడా స్వేచ్ఛగా ఆడలేకపోతున్నారని ఆరోపించాడు. జట్టులో పదే పదే మార్పులు చేయడంతో ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని తెలిపాడు. ఏ ఒక్క ప్లేయర్‌కు కూడా టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి మద్దతు లభించడం లేదన్నాడు. ’జట్టులో ఎవరు ఆడినా.. వారికి టీమ్ మేనేజ్‌మెంట్ మద్దతు ఉందనే భావనలో లేరు. ఒక్కరు కూడా ఆటగాళ్లను వెనకేసుకొని రావడం లేదు. జట్టులో ప్రతీ ఒక్కరు భయంతో ఉన్నారు. జట్టులో చోటు ఉంటుందో లేదోననే భయంతోనే ఆడుతున్నారు. ఒక్కరు కూడా స్వేచ్ఛగా ఆడటం లేదు. సర్ఫరాజ్ ఖాన్ సెంచరీ చేసిన తర్వాత కూడా జట్టులో అతని చోటు ఖరారు కాలేదు. సెంచరీ తర్వాత అతను తిరిగి జట్టులోకి కూడా రాలేకపోయాడు. సాయి సుదర్శన్ 87 పరుగులు చేశాడు. అతను కూడా




తదుపరి మ్యాచ్ ఆడలేదు. జట్టు అంతా గందరగోళంలో ఉంది.’అని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ చెప్పుకొచ్చాడు. ఆటగాళ్లకు వరుసగా అవకాశాలు ఇచ్చి, వెన్ను తట్టి ప్రోత్సహించాలని కైఫ్ సూచించాడు. అప్పుడే ఆటగాళ్లు ఎలాంటి బెరుకు లేకుండా స్వేచ్ఛగా ఆడగలరని అభిప్రాయపడ్డాడు.

## ‘వారణాసి’ టైటిల్‌పై వివాదం..

# ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం టైటిల్‌పై వివాదం చెలరేగింది. ఇటీవలే ‘గ్లోబ్ ట్రాటర్’ పేరుతో భారీ ఈవెంట్ నిర్వహించి, ఈ చిత్రానికి ‘వారణాసి’ అనే టైటిల్‌ను ప్రకటించారు. అయితే, ఈ టైటిల్ తమదేనంటూ ఓ చిన్న సినిమా నిర్మాత ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, సి.హెచ్. సుబ్బారెడ్డి దర్శకత్వంలో రామబ్రహ్మ హనుమ క్రియేషన్స్ పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాకు ‘వారణాసి’ అనే టైటిల్‌ను తాము ముందుగానే ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ చేయించామని, ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని నిర్మాత విజయ్ కె. తెలిపారు. తమ అనుమతి లేకుండా రాజమౌళి తమ టైటిల్‌ను ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నిస్తూ ఛాంబర్‌లో ఫిర్యాదు చేశారు. ఛాంబర్ జారీ చేసిన రిజిస్ట్రేషన్ పత్రాన్ని కూడా వారు మీడియాకు విడుదల చేశారు.






## బాలకృష్ణ 111వ చిత్రంలో

# లేడీ సూపర్‌స్టార్...

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం నుంచి ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో కథానాయికగా లేడీ సూపర్‌స్టార్ నయనతార నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. మంగళవారం నయనతార పుట్టినరోజును పురస్కరించుకుని ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ సందర్భంగా దర్శకుడు గోపీచంద్ మలినేని తన ఎక్స్ ఖాతాలో.. “క్వీన్ నయనతార గారికి ప్రపంచంలోకి స్వాగతం. మా కథలో ఆమె శక్తి, గాంభీర్యం ఉన్నందుకు గౌరవంగా భావిస్తున్నాం. మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. మిమ్మల్ని త్వరలో సెట్‌లో కలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం” అని పోస్ట్ చేశారు. నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ కూడా నయనతారకు స్వాగతం పలుకుతూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ‘వీరసింహారెడ్డి’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది ఒక చారిత్రక ఇతివృత్తంతో రూపొందుతుండగా, బాలకృష్ణను మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో చూపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్న ఈ సినిమాను నవంబర్‌లో లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కోసం రాజస్థాన్‌లోని పలు అందమైన లొకేషన్లను చిత్ర యూనిట్ పరిశీలించింది. బాలయ్య, నయన్ కాంబోలో ఇది మరో బ్లాక్‌బస్టర్ అవుతుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.






# నటనకు వీడ్కోలు..

## రిటైర్మెంట్ తేదీ ప్రకటించిన నటి తులసి!

ప్రముఖ నటి, ఎన్నో చిత్రాల్లో తల్లి పాత్రలతో మెప్పించిన తులసి తన సినీ ప్రస్థానానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీతో తాను నటన నుంచి వైదొలగుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త సినీ వర్గాల్లో, అభిమానుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. మూడున్నర నెలల వయసులోనే ‘జీవన తరంగాలు’ చిత్రంతో కెమెరా ముందుకు వచ్చిన తులసి, తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు చెబుతున్నట్లు తెలిపారు. తన తల్లి అలనాటి నటి సావిత్రికి స్నేహితురాలు కావడంతో, ఆ చిత్రంలో ఉయ్యాలలో పసిపాప పాత్రలో ఆమె నటించారు. ఆ తర్వాత నాలుగేళ్ల వయసు నుంచి బాలనటిగా తెలుగు, తమిళం, కన్నడ, భోజ్‌పురి భాషల్లో ఎన్నో చిత్రాలు చేశారు. కొన్ని సినిమాల్లో కథానాయికగా కూడా నటించి గుర్తింపు పొందారు. కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీఎంట్రీ ఇచ్చి, తల్లిగా నటించి ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

గత కొంతకాలంగా సినిమాలను తగ్గించుకున్న ఆమె, సాయిబాబాపై తనకున్న భక్తిని తరచూ చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే, డిసెంబర్ 31న సాయిబాబా దర్శనానికి వెళుతున్నానని, అదే రోజు తన నటన జీవితానికి చివరి రోజని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో ఆమె సినీ ప్రయాణం ముగియనుంది.

# సినీ దర్శకుడు రాజమౌళిపై కేసు నమోదు



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి వివాదంలో చిక్కుకున్నారు. హనుమంతుడిని అవమానించేలా వ్యాఖ్యలు చేశారంటూ ‘రాష్ట్రీయ వానరసేన’ అనే సంస్థ ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదును అందజేసింది. ‘వారణాసి’ సినిమా టైటిల్ లాంచింగ్ కార్యక్రమంలో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆ సంస్థ ఆరోపించింది. ఫిర్యాదులో వానరసేన సభ్యులు పలు అంశాలను ప్రస్తావించారు. “ఇటీవల సినిమాల్లో హిందూ దేవతలను కించపరిచే ధోరణి పెరిగింది. మత విశ్వాసాలను దెబ్బతీయడం చట్టవిరుద్ధం. రాజమౌళిపై కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరపాలి” అని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సినీ పరిశ్రమలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వానరసేన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చ జరుగుతోంది. కొందరు రాజమౌళి వ్యాఖ్యలను తప్పుబడుతుంటే, మరికొందరు ఆయన మాటలను అపార్థం చేసుకున్నారని సమర్థిస్తున్నారు. ఇక ‘వారణాసి’ చిత్రం రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతుండగా, మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని 2027లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# భాగ్యశ్రీని పొగడ్తలతో ముంచెత్తిన రానా!



ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి తాను కీలక పాత్రలో నటించిన ‘కాంత’ సినిమా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇటీవల భాగ్యశ్రీ తన సోషల్ మీడియా పోస్ట్‌లో రానాను నిజమైన స్నేహితుడని, తన మెంటార్ అని అభివర్ణించింది. ఈ పోస్ట్‌పై రానా స్పందిస్తూ భాగ్యశ్రీ అంకితభావాన్ని, వృత్తిపట్ల ఆమెకున్న నిజాయతీని కొనియాడాడు. ఈ విషయంపై రానా మాట్లాడుతూ “భాగ్యశ్రీ అలా చెప్పడం ఆమె మంచితనం. ఆమె చాలా సిన్సియర్. ఈ సినిమా కోసం బాంబే నుంచి వచ్చిన ఆమె, తమిళం నేర్చుకోవాలని మేము చెప్పగానే ఏకంగా ఆరు నెలల పాటు ఇక్కడే ఉండి భాష నేర్చుకుంది. ఈ రోజుల్లో ఇంతటి అంకితభావం చూడటం చాలా అరుదు. ఆమె నిజాయతీ అసాధారణం” అని పేర్కొన్నాడు. “ప్రారంభంలో మేము కొంచెం కంగారుపడ్డాం. దుల్కర్ సల్మాన్, సముద్రఖని వంటి గొప్ప నటులతో సరిపోయే కొత్త అమ్మాయి కావాలని అనుకున్నాం. కానీ ఆమె నటిస్తేనే అది సాధ్యమవుతుంది. అయితే, టెస్ట్ షూట్ ప్రారంభమైన కొద్ది రోజులకే మా ‘కుమారి’ పాత్రకు సరైన నటి దొరికిందని మాకు అర్థమైంది” అని రానా వివరించాడు.



# యువన్ సంగీతంలో ఇళయరాజా పాట..

## తొలిసారి కలిసి పాడిన తండ్రీకొడుకులు

భారత సినీ సంగీత ప్రపంచంలో ఓ అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. సంగీత దిగ్గజం ఇళయరాజా తన చిన్న కుమారుడు, ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా సంగీతంలో తొలిసారి ఓ పాట పాడారు. వీరిద్దరూ కలిసి ఆలపించిన ఈ ప్రత్యేక గీతం ‘కొంబుసీవి’ అనే తమిళ చిత్రంలోనిది. తండ్రీకొడుకులు ఇద్దరూ దేశంలోనే అగ్రశ్రేణి సంగీత దర్శకులు కావడంతో ఈ కలయికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఈ పాట ఎంతో భావోద్వేగంగా సాగుతుందని చిత్రబృందం తెలిపింది. గీత రచయిత పా. విజయ్ రాసిన ఈ పాట “అమ్మా ఎన్ తంగక్కని, నీతానే ఎల్లామ్ ఇని” అంటూ ప్రారంభమవుతుంది. ఇళయరాజా, యువన్ ఇద్దరూ కలిసి ఆలపించిన ఈ గీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చెబుతున్నారు. పొన్రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సీనియర్ నటుడు శరత్ కుమార్, కెప్టెన్ విజయకాంత్ కుమారుడు షణ్ముగ పాండియన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. స్టార్ సినిమాస్ బ్యానర్‌పై ముఖేష్ టి. చెల్లయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కామెడీ, యాక్షన్‌కు సమాన ప్రాధాన్యం ఉంటుందని సమాచారం. థేని, ఉసిలంపట్టి ప్రాంతాల నేపథ్య కథతో రూపొందుతున్న ఈ సినిమాలో తర్నిక హీరోయిన్‌గా నటిస్తోంది. మునీష్కాంత్, కాళీ వెంకట్ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. డిసెంబర్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com